teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 401 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 14 జూన్ 2024 | పేజీలు : 08 | వెల ‘ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రాష్ట్రంలో ఏర్పాటుకానున్న మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడి



హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో మహిళా శక్తి - క్యాంటీన్ సర్వీస్ లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్‌ల ఏర్పాటుపై గురువారం సచివాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశానికి రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్, ఆరోగ్య శాఖ కమీషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ హనుమంత రావు,

మిగతా 2 లో



## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన తీన్మార్ మల్లన్న

### ఈ అవకాశం ఇచ్చిన వారికి కృతజ్ఞతలు : మల్లన్న

హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుంచి ఎన్నికైన తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కూడా గురువారం ఎమ్మెల్సీగా ప్రమాణ

మిగతా 2 లో



# అగ్నివీర్ స్కీమ్‌లో గణనీయమైన మార్పులు



### జాతీయ మీడియాలో కథనాల ఆధారంగా సమీక్షలు

### వివిధ భాగస్వాముల ఫీడ్‌బ్యాక్ ఆధారంగా పలు సూచనలు

అగ్నివీర్ స్కీమ్ స్వల్పకాలిక సేవ కోసం యువ సైనికులను రిక్రూట్ చేసుకునేందుకు రూపొందించిన అగ్నివీర్ స్కీమ్‌లో భారత సైన్యం గణనీయమైన మార్పులను ప్రతిపాదించింది. రక్షణ శాఖ మూలలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో ఈ విషయంపై కథనాలు వెలువడ్డాయి.

న్యూ ఢిల్లీ, జూన్ 13 (తీన్మార్ న్యూస్):వాటి ప్రకారం ఈ పథకం ప్రభావాన్ని మెరుగుపరచడం, అగ్నివీరుల సంక్షేమం గురించిన ఆందోళనలను పరిష్కరించడం కోసం అంతర్గతంగా జరిపిన సమీక్షలు, వివిధ భాగస్వాముల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ సూచనలు వచ్చాయి.

అగ్నివీర్ పథకంలో మార్పులకు ప్రతిపాదనలివే

అధిక నిలుపుదల రేటు

ప్రస్తుతం ఈ పథకంలోని నిబంధనల

మిగతా 2 లో



## తెలుగు పుస్తకాల్లో మార్పులు చేయని ఎస్సీఈఆర్టీ

### పంపిణీ ఆపెయ్యాలని ఉన్నతాధికారుల ఆదేశాలు

### అధికారుల నిర్లక్ష్యంతో ఏటా తప్పులు

రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్టీ) అధికారుల తీరు మారడం లేదు. పోయినేడాది టెన్త్ క్లాస్ పుస్తకాల్లో రాజ్యాంగ పీఠికనే మార్చేయగా ఈ ఏడాది ఏకంగా సీఎం, మినిస్టర్, విద్యాశాఖ అధికారుల పేర్లనే మార్చేశారు. ప్రభుత్వం మారినా ఇంకా కేసీఆరే సీఎం అంటూ పాఠ్య పుస్తకాల్లో ముద్రించారు.

తెలంగాణ బ్యూరో, జూన్ 13 (తీన్మార్ న్యూస్): బుధవారం రాష్ట్రవ్యాప్తంగా బడులు ఓపెన్ అయ్యాయి. ఈ క్రమంలో పుస్తకాలు పంపిణీ చేశారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు తెలుగు పుస్తకాల్లోని ముందుమాటలో తప్పులు దొర్లాయి. సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

మిగతా 2 లో



## పశుసంవర్థక శాఖకు ఈడీ జోనల్ ఆఫీసు నోటీసులు

### మనీలాండరింగ్ చట్టం కింద ఈసీఐఆర్ నమోదు

### గొర్రెల పంపిణీలో అక్రమాలు ఆరోపణల విచారణపై ఈడీ ఫోకస్

.. వివరాలు 2లో


## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్

### నేడు బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్

### ఈ సందర్భంగా పలు ఫైల్లపై సంతకాలు



.. వివరాలు 2లో



## కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగా పనిచేయాలి

### వరంగల్ కాంగ్రెస్ కేడర్ కు పిలుపు

### అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండాసురేఖ

.. వివరాలు 2లో



## రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చిన మరో కంపెనీ

### ఆఫ్‌షోర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు సముఖత వ్యక్తం

హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): రాష్ట్రానికి మరో బడా కంపెనీ పెట్టుబడులకు ముందుకు వచ్చింది. మెడికల్ టెక్నాలజీలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థగా పేరొందిన ఒలింపస్ కార్పొరేషన్ హైదరాబాద్‌లో

మిగతా 2 లో





## ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెరిగాయన్న ప్రచారం అవాస్తవం

### సాధారణ చార్జీలు యథాతథంగానే ఉన్నాయ్

### తప్పుడు ప్రచారంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం

### స్పష్టం చేసిన టీజీఎస్ ఆర్టీసీ

హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెరిగాయని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. సాధారణ చార్జీలు యథాతథంగానే ఉన్నాయని పేర్కొంది. హైవేలపై టోల్ చార్జీలను ఇటీవల కేంద్ర ప్రభుత్వం పెంచుతూ

మిగతా 2 లో



## రుణమాఫీకి పీఎం కిసాన్ నిబంధనల అమలు యోచనలో సర్కార్

### జూన్15 లేదా 18న మంత్రివర్గ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం

రైతు రుణమాఫీకి పీఎం కిసాన్ స్కీమ్ నిబంధనలను అమలు చేసే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉందట. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ చెల్లించేవారు తదితరులకు కేంద్రం పీఎం కిసాన్ అమలు చేయడం లేదు. దీంతో రుణమాఫీకి కూడా ఇవే మార్గదర్శకాలు అనుసరిస్తే అర్హులైన వారికి, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికి ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

తెలంగాణ బ్యూరో, జూన్ 13 (తీన్మార్ న్యూస్): రైతులకు ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణమాఫీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇదే అంశంపై జూన్15 లేదా 18న మంత్రివర్గ భేటీ నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. రుణ మాఫీకి ఏ తేదీని

మిగతా 2 లో

## రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిన నైరుతి రుతుపవనాలు

### సాధారణం కంటే అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడి



.. వివరాలు 2లో

## నీట్ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కేంద్ర విద్యా శాఖ


### నీట్ లో అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ యాక్షన్

### సమస్యలకు కారణమైన వారిపై కఠిన చర్యలు





.. వివరాలు 2లో



## గోవధ నిషేధ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

### రాష్ట్ర పోలీసులకు తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ

హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో గోవధ నిషేధ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర పోలీసులకు

మిగతా 2 లో

# తెలుగు పుస్తకాల్లో మార్పులు చేయని ఎస్సీఈఆర్టీ

**మొదటి పేజీ తరువాయి**

అని, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి అని, విద్యాశాఖ కార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య అని, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ చిరంజీవులు అని అందులో ఉంది. అది చూసి టీచర్లు, స్టూడెంట్లు అవాక్కయ్యారు. నిరుడు డిసెంబర్ లోనే కాంగ్రెస్ అధికారంలోకి రాగా, పుస్తకాల్లో మాత్రం మాజీ సీఎం కేసీఆర్ పేరు పేర్కొన్నారు. అంతేకాకుండా 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా కడియం శ్రీహరి ఉండగా ఆయన పేరునే కొనసాగించారు. ఆ సమయంలోనే పనిచేసిన విద్యాశాఖ అధికారుల పేర్లనూ అలాగే ఉంచారు.




దీన్ని బట్టి కనీసం పుస్తకాల్లోని ముందుమాటను కూడా ఎస్సీఈఆర్టీ అధికారులు పరిశీలించడం లేదని స్పష్టమవుతున్నది. పైగా ఎస్సీఈఆర్టీ అధికారులు తమ తప్పు ఒప్పుకోకపోగా, దాన్ని సమర్థించుకుంటున్నారు. డిసెంబర్ కంటే ముందే కంటెంట్ రెడీ చేసుకున్నామని, మార్చిలో ప్రింటింగ్ కు ఇచ్చామని చెబుతున్నారు. అంటే కొత్త ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలలకు ప్రింటింగ్ కు ఇచ్చినప్పటికీ, పుస్తకాల్లో అప్‌డేట్ చేయలేదు. ఎస్సీఈఆర్టీ అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై టీచర్లు మండిపడుతున్నారు. కాగా, ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి పోవడంతో తెలుగు పుస్తకాల పంపిణీని ఆపెయ్యాలని హెడ్మాస్టర్లకు ఆదేశాలిచ్చారు. పుస్తకాల్లోని మొదటి పేజీలో ఉండే ముందుమాట మార్చుకుండానే విద్యాశాఖ పుస్తకాలను ముద్రించినట్లుగా ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఆ విషయం కాస్త వివాదాస్పదం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పుస్తకాల పంపిణీని నిలిపివేసి, ఇప్పటి వరకు పంపిణీ చేసిన పుస్తకాలను కూడా వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆయా జిల్లాల డీఈవోలకు సమాచారం అందజేసింది.

# కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్

న్యూ ఢిల్లీ, జూన్ 13 (తీన్మార్ న్యూస్): కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లోని హోంశాఖ కార్యాలయంలో బండి సంజయ్ బాధ్యతలు చేపట్టారు. భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండానే ఛార్జ్ తీసుకున్నారు. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామీజీ సమక్షంలో హోం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు ఫైళ్లపై సంతకాలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో దేశ భద్రత కోసం పనిచేసేందుకు అహర్నిశలు కృషిచేస్తానని బండి సంజయ్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన తీన్మార్ మల్లన్న

**మొదటి పేజీ తరువాయి**

స్వీకారం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందిన ఆయనతో శాసమండలి చైర్మన్ చాంబర్‌లో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం తీన్మార్ మల్లన్న మీడియాతో మాట్లాడుతూ, తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ కు ,ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# పశుసంవర్ధక శాఖకు ఈడీ జోనల్ ఆఫీసు నోటీసులు

హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు ఈడి షాక్ ఇచ్చింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన గొర్రెల పంపిణీ పథకంలో అక్రమాలు ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) రంగంలోకి దిగింది. తెలంగాణలో గొర్రెల పంపిణీ పథకంలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలపై కేసు నమోదు చేసింది. ఈ క్రమంలోనే మనీలాండరింగ్ చట్టం కింద ఈసీఐఆర్ నమోదు చేసింది. ఈ సందర్భంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద దీనిపై విచారణ చేపట్టనున్నామని బుధవారం రాష్ట్ర పశు సంవర్ధక శాఖకు ఈడీ జోనల్ ఆఫీసు నోటీసులు ఇచ్చింది. ఈ పథకానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని ఈడీ అధికారులు నోటీసుల్లో పేర్కొన్నారు.

కాగా, తెలంగాణలో గొర్రెల కొనుగోళ్లలో రూ.700 కోట్ల స్కామ్ జరిగిందని ఏసీబీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గొర్రెల కొనుగోలు వ్యవహారంపై ఈడీ ఫోకస్ పెట్టింది. ఏసీబీ కేసు ఆధారంగానే ఈడీ దర్యాప్తు ప్రారంభించనుంది. గొర్రెల పంపిణీలో భారీగా డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే జిల్లాల వారీగా లబ్ధిదారుల పేర్లు, వారి అడ్రస్‌లు, ఫోన్ నంబర్లు, బ్యాంకు ఖాతాల వివరాలు తదితర సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ఈడీ శాఖను కోరింది. మరోవైపు గొర్రెల పంపిణీ పథకంలో అవినీతి జరిగిందన్న ఏసీబీ అధికారులు కేసులో పది మంది నిందితులను గుర్తించారు. మరోవైపు దర్యాప్తులో భాగంగా అరెస్టై జైల్లో ఉన్న పశుసంవర్ధకశాఖ సీఈవో రామ్‌చందర్‌నాయక్, మాజీ ఓఎస్డీ కల్యాణ్‌కుమార్‌లను ఏసీబీ అధికారులు కోర్టు అనుమతితో అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజుల పాటు వారిని విచారించేందుకు కోర్టు అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

# కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగా పనిచేయాలి

వరంగల్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ నేతలు కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రి కొండాసురేఖ వరంగల్ కేడర్ కు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రతిఒక్కరూ కృషిచేయాలని కొండా సురేఖ అన్నారు. ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో నిష్పక్షపాతంగా, అవినీతి రహితంగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలన్నారు. వరంగల్ పార్లమెంట్ సభ్యు రాలిగా డాక్టర్ కడియం కావ్య గెలిచిన సందర్భంగా హను మకొండ జిల్లా సత్యసాయి కన్వెన్షన్లో బుధ వారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణరావు, మేయర్ గుండు సుధా రాణిలతో కలిసి మంత్రి సురేఖ పాల్గొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల్లోనూ, పార్లమెంట్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ సత్తా ఏమిటో చూపించామని, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మంచి ఫలితాలను సాధించాలని కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఘన్పూర్ నియోజకవర్గంలో గ్రూపులు లేవని, ఎవరైనా గ్రూపులు అంటే తోక కత్తిరించడమేనని హెచ్చరించారు. పార్లమెంట్లో విభజన చట్టం హామీల అమలు కోసం తెలంగాణ ఎంపీలతో కలిసి పాలక ప్ర భుత్వాన్ని నిలదీసి వచ్చే విధంగా శక్తివంచనలేకుండా కృషిచేస్తానన్నారు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య. తన తండ్రిపేరు నిలబెట్టేవిధంగా ఎక్కడా తలవంపులు లేకుండా పనిచేస్తానన్నారు.

# రుణమాఫీకి పీఎం కిసాన్ నిబంధనల అమలు యోచనలో సర్కార్

**మొదటి పేజీ తరువాయి**

కటాఫ్‌గా తీసుకోవాలి, అర్హుల గుర్తింపునకు విధివిధానాల రూపకల్పన, నిధుల సమీకరణ మార్గాలపై చర్చించనున్నారు. ఇప్పటికే అధికారులు పలు రాష్ట్రాల్లో అధ్యయనం చేసినట్లు సమాచారం. అటు జిల్లా స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు సీఎం రేవంత్ త్వరలో జిల్లాల్లో పర్యటించనున్నారు. ఒక్కో జిల్లాలో ఒకటి లేదా రెండు రోజులపాటు పర్యటించే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నేతలను సిద్ధం చేసేందుకు ఈ టూర్ ఉపయోగపడుతుందని ఆయన భావిస్తున్నారట. అలాగే సంక్షేమ పథకాల అమలు, అధికారుల పనితీరు గురించి తెలుసుకోవచ్చని యోచిస్తున్నట్లు సమాచారం.

# అగ్నివీర్ స్కీమ్‌లో గణనీయమైన మార్పులు

**మొదటి పేజీ తరువాయి**

ప్రకారం కేవలం 25 శాతం అగ్నివీర్లను వారి నాలుగు సంవత్సరాల సేవా కాలం తర్వాత ఉద్యోగాలలో కొనసాగిస్తారు. మిగిలిన 75 శాతం మంది బయటకు వెళ్లిన తరువాత దాదాపు రూ. 12 లక్షల మొత్తం వన్ టైమ్ పేమెంట్ అందుకుంటారు. ఇప్పుడు 25 శాతంగా ఉన్న సైన్యం నిలుపుదల రేటును 60-70 శాతానికి పెంచాలని సిఫారసు చేస్తున్నారు. ఇది మరింత శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన సైనికులు ప్రారంభ నాలుగు సంవత్సరాలకు మించి సేవలను కొనసాగించడానికి వీలు కల్పిస్తుంది.



**సుదీర్ఘ సేవా కాలం**

ప్రస్తుతం, అగ్నివీర్స్ ప్రస్తుతం నాలుగు సంవత్సరాలు సేవలందిస్తున్నారు, తొమ్మిది నెలలు అధికారిక ప్రాథమిక శిక్షణకు కేటాయించారు. మిగిలిన కాలం ఉద్యోగ శిక్షణలో గడుపుతారు. అయితే, సేవా కాలాన్ని ఏడెనిమిదేళ్లకు పొడిగించాలని ఆర్మీ సూచిస్తోంది. ఈ సుదీర్ఘ పదవీకాలం సైనికులు సమగ్ర శిక్షణ పొందేలా అలాగే, విలువైన అనుభవాన్ని పొందేలా చేస్తుంది. వారి పాత్రలలో వారిని మరింత ప్రభావవంతంగా చేస్తుంది.

**సాంకేతిక ఆయుధాల కోసం రిక్రూట్‌మెంట్ వయస్సు పొడిగించడం**

ప్రస్తుతం 17 %-% 21.5 సంవత్సరాల మధ్య వయ-సున్న వారిని అగ్నివీర్లు గా తీసుకుంటున్నారు. సిగ్నల్స్, ఎయిర్ డిఫెన్స్- ఇంజనీర్స్ వంటి టెక్నికల్ ఆర్మ్ రిక్రూట్‌లకు వయోపరిమితిని 23 సంవత్సరాలకు పెంచాలని ఆర్మీ ప్రతిపాదించింది. ఈ పాత్రలకు విస్తృతమైన శిక్షణ అవసరం. అందువల్ల పొడిగించిన వయో పరిమితి రిక్రూట్‌మెంట్లు వారి సేవా వ్యవధి ముగిసేలోపు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఎక్కువ సమయాన్ని అనుమతిస్తుంది.


**డిజెబిలిటీ పేమెంట్స్ – ఉద్యోగ సహాయం**

ప్రస్తుతం, వారి శిక్షణ కాలంలో వికలాంగులైన అగ్నివీర్‌ల కోసం నిర్దిష్ట నిబంధనలు లేవు. శిక్షణ సమయంలో వైకల్యంతో బాధపడే అగ్నివీరులకు మద్దతుగా ఎక్స్-గ్రేషియా చెల్లింపుల కోసం సైన్యం వాదిస్తుంది. అదనంగా, మాజీ అగ్నివీరులు వారి సేవా కాలం తర్వాత ఉపాధిని కనుగొనడంలో సహాయపడటానికి ఒక ప్రొఫెషనల్ ఏజెన్సీని స్థాపించాలని వారు ప్రతిపాదించారు, అగ్నివీర్ గా పనిచేసి తిరిగి పౌర జీవితాన్ని గడపడానికి వెళ్ళినపుడు ఇలాంటి ఏజెన్సీ ద్వారా వారికి మంచి మద్దతు దొరుకుతుందని హామీ ఇవ్వవచ్చు అని చెబుతున్నారు.

**కుటుంబాలకు జీవనాధార భత్యం**

ప్రస్తుతం, యుద్ధంలో మరణించిన అగ్నివీరుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం లేదు. మరణించిన అగ్నివీరుల కుటుంబాలకు జీవనాధార భత్యాన్ని ప్రవేశపెట్టాలని, కష్ట సమయాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని అందించాలని సైన్యం సిఫార్సు చేస్తోంది.

# రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చిన మరో కంపెనీ



**మొదటి పేజీ తరువాయి**

తన ఆర్ అండ్ డీ ఆఫ్‌షోర్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఓడీసీ) ఏర్పాటు చేసేందుకు సమ-ుఖత వ్యక్తం చేసింది. అమెరికాలోని న్యూయార్కులో గురువారం కంపెనీ ఒలింపస్ కార్పొరేషన్ గ్లోబల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (ఆర్అండ్‌డీ) సయ్యద్ నవీద్ మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో భేటీ అయ్యారు. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సంస్థతో కుదిరిన వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా ఒలింపస్ సంస్థ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఒలింపస్ కార్పొరేషన్ పెట్టుబడులకు ముందుకు రావడం తెలంగాణకు ఒక మైలురాయిగా పేర్కొన్నారు. కంపెనీకి పూర్తి సహాయసహకారాలు అందజేస్తామన్నారు. పెట్టబడులకు తెలంగాణను ఎంచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్థానిక య-ువతకు ఉపాధి అవకాశాలు రానున్నాయని, అత్యాధునిక సాంకేతికతలతో పని చేయడానికి, వైద్య సాంకేతికతలో ప్రపంచ ఆవిష్కరణలకు దోహదపడే వేదికను అందిస్తుందన్నారు. ఈ సంస్థ మరిన్ని పెట్టుబడులు, సహకారాలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, శక్తి నాగప్పన్, అండ్రూ రోగన్ తదితరులున్నారు.

# నీటి సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఢిల్లీ

## యమునా రివర్ బోర్డు నుండి నీటి కోరాలని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచనలు

న్యూ ఢిల్లీ, జూన్ 13 (తీన్మార్ న్యూస్): హిమాచల్ ప్రదేశ్ యూ-టర్న్ తీసుకొని, మిగులు జలాలు తమ వద్ద లేవని సుప్రీం కోర్టుకు చెప్పడంతో ఎగువ యమునా రివర్ బోర్డు నుండి నీటి సరఫరా కోరాలని సుప్రీంకోర్టు గురువారం ఢిల్లీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. న్యాయమూర్తులు ప్రశాంత్ కుమార్ మిశ్రా, ప్రసన్న బి వరాలేలతో కూడిన వెకేషన్ బెంచ్ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. మానవతా దృక్పథంతో నీటిని కోరుతూ ఢిల్లీ ప్రభుత్వం సాయంత్రం 5 గంటలలోపు యమునా రివర్ బోర్డుకు దరఖాస్తు సమర్పించాలి. హిమాచల్ ప్రదేశ్ 136 క్యూసెక్కుల నీరు మిగులుతోందని గతంలో చేసిన ప్రకటనను ఉపసంహరించుకోవడంతో ఈ నిర్ణయం తీసుకుంది.



# రాష్ట్రంలో ఏర్పాటుకానున్న మహిళా శక్తి క్యాంటీన్ సర్వీస్

**మొదటి పేజీ తరువాయి**

టూరిజం శాఖ డైరెక్టర్ నిఖిల, టూరిజం కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాల యాలు, బస్ స్టాండ్‌లు పారిశ్రామిక ప్రాంతాల్లో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్‌లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే, 'అన్న' క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీకా రసోయ్ అనే పేరుతో బెంగాల్‌లో నడుస్తున్న క్యాంటీన్‌ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం 150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్‌ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు వివరించారు. ఈ క్యాంటీన్‌ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.

# డీఎస్సీకి దరఖాస్తుల్లో ఎడిట్ కి అవకాశం




హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో టెట్‌లో అర్హత సాధించిన వారు డీఎస్సీకి చేసుకున్న దరఖాస్తుల్లో ఎడిట్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. టెట్ మార్కులతో పాటు ఇతర వివరాలు ఎడిట్ చేసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది. బుధవారం టెట్ ఫలితాలు విడుదలైన విషయం తెలిసిందే. ఇందులో ఉత్తీర్ణత సాధించిన వారు డీఎస్సీకి ఫ్రీగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. ఫెయిల్ అయిన వారు డిసెంబర్‌లో జరిగే టెట్‌కు ఫ్రీగా అప్లై చేసుకోవచ్చని వివరించింది. టీజీ టెట్-2024కు ధరఖాస్తు 2 లక్షల 86 వేల 381 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో పేపర్-1 పరీక్షకు 85 వేల 996 అభ్యర్థులు హాజరుకాగా 57 వేల 725 అర్హత సాధించారు. పేపర్-2 పరీక్షకు 1లక్షా 50 వేల 491 మంది అభ్యర్థులు హాజరుకాగా 51 వేల 443 మంది అర్హత సాధించారు. పేపర్-1లో 67.13% పేపర్-2లో 34.18% అర్హత సాధించారు.

# నీట్ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కేంద్ర విద్యా శాఖ

న్యూ ఢిల్లీ, జూన్ 13 (తీన్మార్ న్యూస్): నీట్ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించారు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్. నీట్ లో అవకతవకలపై కేంద్ర ప్రభుత్వం సీరియస్ యాక్షన్ తీసుకుంటుందన్నారు. నీట్ పరీక్షలో సమస్యలకు కారణమైన వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విషయంలో రాజకీయాలు చేయొద్దని సూచించారు. 24 లక్షల మంది విద్యార్థులు నీట్ పరీక్షకు రాశారని చెప్పారు. వీరిలో 15వందల 63 మంది విద్యార్థులకు సంబంధించిన సమస్యను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. దేశంలో నీట్, జెఈఈ, సీయూఈటీ పరీక్షలను ఎన్టీఏ విజయవంతగా నిర్వహిస్తోందన్నారు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్. మరోవైపు 15వందల 63 మంది విద్యార్థుల గ్రేస్ మార్కులను తొలగిస్తున్నట్లు ఎన్టీఏ తెలిపింది. వీరికి జూన్ 23న మళ్లీ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపింది. మళ్లీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఈమెయిల్, మెసేజ్ ల ద్వారా సమాచారం అందిస్తామని తెలిపింది ఎన్టీఏ.

# గోవధ నిషేధ చట్టాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మెజార్టీ ప్రజలు పూజించే ఆవులను బక్రీద్ సందర్భంగా వధించేందుకు తరలించకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని గురువారం ఆదేశించింది. దీనిపై స్పందించిన ఏజీ ఇప్పటికే రాష్ట్రంలో జంతుధ నిషేధం చట్టాన్ని అమలు చేస్తామని కోర్టుకు తెలిపారు. మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో 150 చెక్ పోస్టులు పెట్టామని ,గోవుల తరలింపు విషయంలో ఇప్పటికే 60 కేసులు పెట్టామన్న పోలీసులు కోర్టుకు వివరించారు.

# రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిన నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ సీజన్ లో రాష్ట్రంలో సాధారణం కంటే అధిక వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. మధ్య బంగాళాఖాతంలో ద్రోణి ఏర్పడిందని తెలిపారు. తెలంగాణకు మోస్తరు నుంచి భారీ వర్ష సూచన చేసింది వాతావరణ శాఖ. ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురు గాలులతో కూడిన వాన పడుతుందని వాతావరణ శాఖ తెలిపింది. తెలంగాణకు ఎల్లో అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ.. హైదరాబాద్ కు మోస్తారు వర్ష సూచన చేసింది.

హైదరాబాద్ లో ఉదయం నుంచి ఎండ కాసింది. సడెన్ గా వాతావరణం మారిపోయింది. ఆకాశం మేఘావృతమైంది. 2 3 గంటల వరకు హైదరాబాద్ లో చాలా ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందంది. ఇప్పటికే సిటీలోని పలు ప్రాంతాల్లో వర్షం పడుతోంది. ఐఎండీ చేసిన వర్ష సూచనతో %+ఎవీజ%, సంబంధిత అధికారులను అలెర్ట్ అయ్యారు. మ-రోవైపు హైదరాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో వాన పడుతోంది. చార్మినార్, రాజేంద్రనగర్, అంబర్ పేట, కాప్రా, ఉప్పల్, మల్కాజ్ గిరి ప్రాంతాల్లో వాన పడుతోంది. పలు ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురుస్తోంది.

# ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెరిగాయన్న ప్రచారం అవాస్తవం




**మొదటి పేజీ తరువాయి**

నిర్ణయం తీసుకుందని ఆ పెంచిన టోల్ చార్జీల మేరకు టికెట్ లోని టోల్ సెస్ ను సవరించామని వివరించింది. ఈ సవరించిన టోల్ సెస్ ఈ నెల 3వ తేదీ నుంచే అమల్లోకి వచ్చిందని టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. సాధారణ రూట్లలో టికెట్ చార్జీల్లో ఎలాంటి మార్పులేదని స్పష్టం చేసింది. వాస్తవాలు తెలుసుకోకుండా టీజీఎస్ఆర్టీసీ సాధారణ బస్ చార్జీలను పెంచిందంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం మంచిది కాదని సూచించింది. సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించేలా తప్పుడు ప్రచారం చేసే వారిపై పోలీసు శాఖ సహకారంతో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# సభలో సగం మంది నేరచరితులే

ఇండియాలో ఎన్నికలు రానురాను ప్రహసనంగా మారుతున్నాయి. అంగబలం, అర్థబలం ఉన్నవారే తప్ప పేదలు ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే పరిస్థితి లేదు మంచిగుణాలు ఉన్నా లేకున్నా, ధారాళంగా ఖర్చుచేసే స్థోమత, ఎప్పుడూ వెన్నంటి ఉండే అనుచరగణం ఎన్నికల్లో పోటీ చేయడానికి అర్హతలుగా మారాయి. చట్టసభలకు ఎన్నికయ్యే వ్యక్తి సకల గుణాభిరాముడై ఉండాలనీ, పదిమందికీ మార్గదర్శకుడిగా నిలవాలనీ ఒకప్పుడు భావించేవారు. హత్యలు, మానభంగాలు, ఇతర నేరపూరిత చర్యలతో సంబంధం ఉండి, కేసులు ఎదుర్కొంటున్నవారు కూడా నిస్సంకోచంగా పోటీ చేస్తున్నారు.. చట్టసభలకు ఎన్నికవుతున్నారు. కొత్తగా కొలువు తీరనున్న 18వ లోక్‌సభకు ఎన్నికైన 543 మంది సభ్యులలో దాదాపు సగం మంది.. 251మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయంటూ అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్ (ఎడిఆర్) పేర్కొనడం ఆందోళన కలిగించే విషయం. ఇలాంటి నేరచరిత గలవారు గత లోక్ సభ లో 233 మంది ఉంటే, ఈ దఫా ఈ సంఖ్య మరికాస్త పెరగడం గమనార్హం. తాజాగా గెలిచిన లోక్‌సభ సభ్యులలో ఇద్దరిపై అత్యాచారం కేసులు, నలుగురు కిడ్నాపింగ్ కేసులలో నిందితులు కావడం గమనార్హం. కేవలం నేరచరిత గలవారే కాదు, ఈసారి ఎన్నికైనవారిలో 504 మంది కోట్లకు పడగలెత్తినవారేనట. ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా అందరికీ సమానావకాశాలు కల్పించేందుకు అభ్యర్థులు ఎన్నికల్లో చేసే ఖర్చుపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించినా ఆచరణలో అది అపహాస్యం పాలవుతోంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో లోక్‌సభ అభ్యర్థుల ఎన్నికల వ్యయ పరిమితి రూ. 25 వేలు కాగా, ప్రస్తుతం అది రూ. 95 లక్షలకు చేరింది. ఈ ఖర్చుకు పరిమితమై ప్రచారపర్వాన్ని కొనసాగించి, విజయావకాశాలు అందుకునే అభ్యర్థులు ఉంటారా అనేది సందేహమే. గడచిన లోక్‌సభలో ఆర్థిక మంత్రిగా సేవలందించిన నిర్మలా సీతారామన్ ఇటీవల ఒక సందర్భంలో.. ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన వద్ద డబ్బు లేదని తేల్చి చెప్పారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీలు సుమారు 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాయని ఓ స్వచ్ఛంద సంస్థ జరిపిన పరిశీలనలో తేలడం డబ్బుకు, ఎన్నికలకు అవినాభావ సంబంధం ఉన్నదని తేటతెల్లం చేస్తోంది. ఎన్నికల సమయంలో అభ్యర్థుల తరఫున డబ్బు పంచిపెడుతూ పట్టుబడితే, ఐపిసి సెక్షన్ 171 ప్రకారం ఏడాది వరకూ జైలు శిక్షపడే అవకాశం ఉంటుంది. కానీ, ఏ అభ్యర్థి తరఫున డబ్బు పంచుతున్నారో, ఆ అభ్యర్థిపై కూడా కేసు పెడితేనే ఈ అరాచకానికి అడ్డుకట్టపడే అవకాశం ఉంటుంది. కానీ, చట్టంలో ఇలాంటి నిబంధన ఉన్నట్లు కనిపించదు. చట్టసభల్లో నేరచరితులు అడుగుపెట్టకుండా ఉండాలనే సదుద్దేశంతో రూపొందిన ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 8 (3) ప్రకారం ఒక వ్యక్తి నేరం చేసినట్లు నిర్ధారణై, రెండేళ్లకు పైబడి శిక్ష పడితే సదరు వ్యక్తి జైలు నుంచి విడుదలైన తేదీ నుంచి ఆరేళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హుడవుతాడు. అయితే చట్టం కట్టుదిట్టంగా ఉన్నా, సత్వర న్యాయం అందడంలో ఏళ్లూపూళ్లూ పడుతున్న నేపథ్యంలో, నేరాలు చేసినా 'శిక్ష పడినప్పుడు చూద్దాంలే' అనే ధోరణిలో నిస్సిగ్గుగా చట్టసభలకు పోటీ చేసే ప్రబుద్ధులు ఎక్కువయ్యారు. ఈ లోపాన్ని నివారించేందుకు ఎంపిలు, ఎంఎల్ఎలపై నమోదైన కేసులపై వేగిరం విచారణ జరిపేందుకు వీలుగా ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలంటూ ఏడేళ్ల కిందట సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. చట్టసభలలోకి నేర చరితులు అడుగుపెట్టకుండా అడ్డుకునే పని ఒక్క రాజ్యాంగ సంస్థలకు మాత్రమే అప్పగిస్తే చాలదు, అమూల్యమైన తమ ఓటు హక్కు ద్వారా వారిని చట్టసభలకు పంపిస్తున్న ప్రజలకూ ఇందులో భాగస్వామ్యం ఉంది. సామ దాన భేద దండోపాయాలతో ఎన్నికల్లో నెగ్గాలని ఆశించే రాజకీయ నాయకులు విసిరే తాయిలాలకు ఆశపడే అమాయక జనంలో మార్పు రావాలి. వివేకంతో, విచక్షణతో ఓటు వేసి, నేరచరితులు అడుగుపెట్టకుండా చట్టసభలను ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత ఓటర్లపైనా ఉంది.

# 4వ పటాలమును తనిఖీ చేసిన డిఐజి శ్రీ ఎం.ఎస్. సిద్ధిఖీ



మామునూరు, జూన్ 13 (తీన్మార్ న్యూస్): నాలుగో బెటాలియన్ అన్యువల్ ఇన్స్పెక్షన్ లో భాగంగా ఎం.ఎస్. సిద్ధిఖీ డిఐజి టిజిఎస్పి బెటాలియన్స్ నాలుగో బెటాలియన్ ను సందర్శించి బెటాలియన్ యొక్క బెటాలియన్ వెల్ఫేర్ గ్రూప్, క్వాటర్ మాస్టర్ గ్రూప్, మోటార్ ట్రాన్స్పోర్ట్ గ్రూప్ పోలీస్ పెట్రోల్ పంపు, ట్రైనింగ్ గ్రూప్, హాస్పిటల్ మరియు హెడ్ క్వార్టర్ కంపెనీలను సందర్శించి వాటి యొక్క రికార్డులను తనిఖీ నిర్వహించడం జరిగింది. అనంతరం బెటాలియన్ సిబ్బంది ప్రదర్శించిన కవాతు ను వీక్షించారు. తదుపరి ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డీఐజీ మాట్లాడుతూ నాలుగవ బెటాలియన్ లో చాలా అల్లహదకరమైన వాతావరణం ఉందని కమాండెంట్ డి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బెటాలియన్ పచ్చదనంతో పరిశుభ్రంగా ఉంది అన్నారు. సిబ్బంది అందరూ చాలా నిబద్ధతతో క్రమశిక్షణతో ఉన్నారు అని బెటాలియన్ యొక్క రికార్డ్స్ అన్ని చాలా చక్కగా నిర్వహిస్తున్నారు అని అన్నారు. అనంతరం కార్యక్రమంలో కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ డిఐజి ఎంతో విలువైన సూచనలు, సలహాలు ఇచ్చారని తప్పకుండా పాటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, వీరన్న, వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ అన్వేషిని, ఆర్ ఐ లు శోభన్, పురుషోత్తం రెడ్డి ,వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, వెంకటేశ్వర్లు, కృష్ణ మరియు అధికారులు మినిస్ట్రీయల్ స్టాప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ విధ్వంసం జరుగుతున్న పట్టించుకోవడంలేదు

**పెత్తందార్ల సహకారంతో పెద్ద పెద్ద స్టోన్ క్రషర్స్ ఏర్పాటు**

**ప్రజలకు హాని కలిగే విధంగా ఉపయోగిస్తూ వ్యాపారాలు**

**అధికారులకు మొరపెట్టుకున్నా.. అటు వైపు చూసే వారే లేరు**

**కోరుకొప్పుల నాగరాజు మాజీ వార్డ్ మెంబర్**











ఆత్మకూర్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): ఆత్మకూర్ మండలం కొత్తగట్టు గ్రామంలో గామ సంపదని కోళ్లగొట్టుతున్నారు అధికారులు కళ్ళు తెరవండి. ఈ సందర్భంగా కోరుకొప్పుల నాగరాజు మాజీ వార్డ్ మెంబర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాల క్రితం గ్రామం పక్కనే వున్న రాజులు పరిపాలించిన దేవాలయాలు విగ్రహాలు పచ్చని చెట్లతో చరిత్ర కలిగిన గుట్ట, హహ్లాదకరమైన వాతావరణంతో వున్న గ్రామంపై కొంత మంది వ్యాపార వేత్తలు కళ్ళ పడ్డాయి, గ్రామానికి సంబంధించి కొంత పెత్తందార్ల సహకారంతో పెద్ద పెద్ద స్టోన్ క్రషర్స్ ఏర్పాటు చేసి బోర్ బ్లాస్టింగ్లను ఉపయోగించి గ్రామానికి నష్టం జరిగే విధంగా, ప్రజలకు హాని కలిగే విధంగా ఉపయోగిస్తూ వ్యాపారం చేసుకుంటున్నార న్నారు. బోర్ బ్లాస్టింగ్ వల్ల ఇండ్లు బిటలు భారడం, వాతవరన కాలుష్యం, రోడ్లు పాడవడం ఇలా ఎన్నో సమస్యలు అధికారులకు కొన్ని సంవత్సరాలుగా ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకున్న పాపానపోలేదన్నారు నాగరాజు. గత సంవత్సరం కూడా ఊర్లో చెరువు మట్టిని దాదాపు కోట్ల విలువ చేసే మట్టిని తరలించుకు పోయారు, మళ్ళీ ఇప్పుడు కూడా చెరువులోని మట్టిని తరలించుకు పోతున్నారు, దీనిపై గతంలోనే స్టోన్ క్రషార్స్ క్వారీల వల్ల పచ్చగా వుండే ఊరు బోర్ బ్లాస్టింగ్ ల వల్ల ఎంతగానో నష్టపోయామని, వీటివల్ల వ్యవసాయ దారులు, గ్రామ ప్రజలు ఎంతగానో నష్టపోయారని రోడ్లు ధ్వంసం అయ్యాయని, బోర్ బ్లాస్టింగ్ ల వల్ల ప్రజలు భయందోళనకు గురికావడం, కాలుష్యం వల్ల అనారోగ్య పాలుకవడం అనేక సమస్యలు జిల్లా ఉన్నతధికారులకు వందల సార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని, గత సంవత్సరం నుండి చెరువులో వున్నకోట్ల రూపాయల విలువ చేసే మట్టిని ప్రజలకు ఇష్టం లేకున్నా మట్టిని తరలించుకు పోతున్నారని మంచి వనరులున్న మా గ్రామంపై గత ప్రభుత్వల నుండి మా గ్రామానికి ప్రజలకు నష్టం కలిగిస్తూ సంపదను కోళ్లగొట్టుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మేము సుస్థిరభివృద్ధినీ కోరుకుంటున్నామని, మా గ్రామం నుండి ఇతర గ్రామాలకు వెళ్లే దారులను సైతం వదలకుండా రహదారి మధ్యలో క్రషర్ నిర్మించిన అధికారులు చోద్యం చూస్తున్నారని మా గ్రామానికి సంబంధించిన పెత్తందార్ల ఆగడలను అడ్డుపెట్టుకొని వ్యాపార వేత్తలు, రాజకీయ నాయకులు మాకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నారని హన్మకొండ పట్టణానికి చాలా దగ్గర్లో వున్న గ్రామ సమస్యలనే పట్టించుకోవట్లేదాంటే దీనికంటే సిగ్గుచేటు మరొకటి లేదని, కనీసం ప్రస్తుత ప్రభుత్వం అయినా మమ్మల్ని ఆదుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. మనం సుస్థిర అభివృద్ధి నీ కోరుకోవాలి అంటే మనకున్న వనరులను మనం ఉపయోగించు కుంటూ మన భవిష్యత్తు తరాలకు ఆ వనరులను అందించడం, కానీ మన గ్రామంలో అలా చేయడం లేదు మన గుట్ట ఉంది దాన్ని తరగొట్టి కాళీ చేస్తున్నాం, మన మట్టిని అమ్ముతున్నాం, అవి తిరిగి రానివి, అది తిరిగి మన భవిష్యత్తు తరాలకి తిరిగి ఇవ్వనివి పాడుచేయకూడదు. కనీసం ఇప్పడినుండయిన సుస్థిరఅభివృద్ధికి పాటు పడదాం అని అన్నారు నాగరాజు. అవి కోళ్లగొట్టకుండా మనం యెట్లా బతుకుడు అని కొందరు సన్యాసులు అనొచ్చు, మనం వాడుకున్న మళ్ళీ తిరిగి వచ్చే వనరులను వాడుకొని బతుకచ్చు అని నాగరాజు సూచించారు.



# ముంపు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తున్న స్థానిక ఎస్సై

**గ్రామాలను సందర్శించి అవగాహన కల్పించిన ఎస్సై శ్రీకాంత్ రెడ్డి**



తాడ్వాయి, జూన్ 13 (తీన్మార్ న్యూస్): వర్షాకాలం సమీపిస్తున్నందున జంపన్న వాగు ముంపు ప్రాంతాలైన ఊరట్టం, ఎలుబాక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ముంపు ప్రాంతాలైన గ్రామాలను సందర్శించి, వారి బాగోగులు ను అడిగి తెలుసుకుని వర్షాలు కురిసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. అధికంగా వర్షాలు కురిసినప్పుడు వరదలు ప్రవహించినప్పుడు ధన ప్రాణస్టం జరగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. వాతావరణ శాఖ పోలీస్ శాఖ వారి సూచనలు మేరకు నడుచుకోవాలని సూచించారు. వరదల ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు పోలీసుల సూచనల మేరకు తగు జాగ్రత్తగా ఉండాలన్నారు. కలరా డయేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన మెగా రెడ్డి



వనపర్తి ప్రతినిధి,జూన్ 13(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో మర్రికుంట 9 వ వార్డుకు చెందిన బంగారి అను వ్యక్తి ఆరోగ్యం బాగు లేక గురువారం ఉదయం మరణించిన విషయాన్ని కౌన్సిలర్ భాష నాయక్, చీర్ల అంజి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, రాములు, అంజి సాగర్, కలిసి మృతి చెందిన బంగారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే తరపున భరోసా ఇచ్చారు.

# ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ లో భారీ వర్షం



**– వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు**

ఇబ్రహీంపట్నం, జూన్ 13(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో గురువారం రోజు కురిసిన భారీ వర్షం కారణంగా 22వ వార్డు లో మెయిన్ రోడ్ లో వర్షం కారణంగా షాపుల్లోకి,ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు వెంటనే స్పందించి కమిషనర్ రవీందర్ సాగర్ తో కలిసి సందర్శించారు. అక్కడికక్కడే జెసిబి తో మున్సిపాలిటీ సిబ్బందితో సమస్యను తాత్కాలికంగా పరిష్కరించి, త్వరలోనే ఎమ్మెల్యే తో చర్చించి శాశ్వత పరిష్కారం చూపుతామని స్థానిక ప్రజలకు తెలియజేసారు. ఈ యొక్క కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్, కమిషనర్ స్థానిక ప్రజలు,మున్సిపాలిటీ సిబ్బంది, తధితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్స్ కి మెడికల్ కిట్స్,చీరలు అందజేత



**– జడ్పీటీసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి**

మంచాల, జూన్ 13(తీన్మార్ న్యూస్): మంచాల మండల ఆఫీస్ లో మంచాల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబదించిన అంగన్వాడి టీచర్స్ కి మెడికల్ కిట్స్,చీరలు జడ్పీటీసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి గురువారం రోజు అందజేసారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీపీ నర్మదా, సిడిపిఓ శాంత శ్రీ, సూపర్ వైసర్స్, అంగన్వాడి టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్



హైదరాబాద్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): గురువారం హైదరాబాద్ పోలీసు కమీషనరేట్ లోని ఆర్థిక నేరాల విభాగంలో పని చేస్తున్న ఇన్స్పెక్టర్ సి.హెచ్. సుధాకర్ ను మూడు లక్షల రూపాయల లంచం తీసుకుంటుండగా వల పన్ని పట్టుకున్నారు అనిశా అధికారులు. ఒకరి పై నమోదైన కేసుకు సంబంధించి అతనికి అనుకూలంగా విచారణ చేయడానికి మొదటగా పదిహేను లక్షలు లంచంగా అడిగి అందులో మొదటి విడతగా అయిదు లక్షలు తీసుకొని, గురువారం అయిదులక్షల రూపాయలు అడిగి అందులో మూడులక్షలరూపాయలు తీసుకుంటుండగా పట్టుబడినాడు. అనంతరం సీసీఎస్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు

# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

- విద్యార్థులకి పుస్తకాలు, దుస్తుల పంపిణీ



రామన్నపేట, జూన్ 13(తీన్మార్ న్యూస్): మండలంలోని దుబ్బాక గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల ఎంపీపీ పూస బాలమణి, జెడ్పీటీసీ పున్న లక్ష్మి – జగన్ మెహన్, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, స్థానిక ఎంపీటీసీ మాదూరి జ్యోతి రాంచందర్, సింగల్ విండో చైర్మన్ నద్యాల బిక్షం రెడ్డి, మండల అధికారులు,





ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామన్నపేట మండలంలో బడిబాట కార్యక్రమంను మీ గ్రామం నుండి ప్రారంభచడం సంతోషకరమన్నారు. ఈ పాఠశాల అభివృద్ధికి నావంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందనీ, బడిబాట సందర్భంగా మన ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందనీ, ప్రభుత్వం పాఠశాలో మీ పిల్లల్ని చేర్పించండి ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తుంది, మా ఉద్దీపన కార్యక్రమలను ఈ సంవత్సరం నుండి ప్రారంభిస్తామన్నారు.

ఏ పాఠశాలలో ఐతే 100 మంది విద్యార్థులు ఉంటారో నా తరుపున ఆ పాఠశాలకు ఇద్దర్ని వాలంటీర్లలకు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మహిళ మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి, నాయకులు గంగుల రాజిరెడ్డి, ఎండీ అక్రమ్, బత్తుల కృష్ణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు గుండాల నర్సింహా, మాజీ సర్పంచ్ ఇట్టే వనజ ఇంద్రారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తుమ్మల పల్లవి, హెడ్ మాస్టర్ ఉయ్యాల బిక్షం, తదితర మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ కు సాగు నీళ్లు విడుదల

- కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టులతో ఉమ్మడి పాలమూరు కు సాగునీరు
- బిఆర్ఎస్ పార్టీ పాలమూరుకు చుక్క నీరు తీసుకురాలేదు
- దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి
- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





దేవరకద్ర ప్రతినిధి, జూన్ 13(తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం, ఉంద్యాల గ్రామంలో ఉన్న పంప్ హౌస్ స్టేజ్ – 1 నుండి అధికారులతో కలసి కోయిల్ సాగర్ కు నీటిని విడుదల చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి మరియు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మహబూబ్ నగర్ జిల్లా పరిషత్ జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అనంతరం నాయకులు మాట్లాడుతూ జూరాల నుంచి ఉంద్యాల పంప్ హౌస్ పేజ్ – 1 నుంచి లిఫ్ట్ ద్వారా కోయిల్ సాగర్ కు నీటిని విడుదల చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. సకాలంలో వర్షాలు వర్షాలు కురవడం వల్ల జూన్ రెండో వారంలోనే నీరు కోయిల్ సాగర్ కు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో నిర్మించిన ప్రాజెక్టుల వల్లనే ఉమ్మడి పాలమూరు జిల్లాలో రైతాంగానికి సాగునీరు, తాగునీరు అందుతుందని తెలియజేసారు. గత ప్రభుత్వంలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నిర్మించిన ప్రాజెక్టుల నీళ్లు వదిలి, పూలు చల్లారే తప్ప, బిఆర్ఎస్ పాలనలో గత పదేళ్లలో కృష్ణానది నుంచి పాలమూరుకు అదనంగా చుక్క నీరు తీసుకు రాలేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రమ్ సీడర్' సాగు బి భలే బాగు

- తక్కువ సమయం ఎక్కువ లాభాలు
- నాట్లు వేయకుండానే డ్రమ్ సీడర్ తో విత్తు పద్ధతి
- గ్రామాల్లో పెరిగిన యాంత్రీకరణ
- నారు పోయడం నాట్లు వేయడం ఉండదు
- నాటు వేసిన వరికంటే డ్రమ్ సీడర్ సాగుతోనే అధిక దిగుబడి
- కూలీల ఖర్చునూ తగ్గించొచ్చు
- ఎక్కువగా ఆసక్తి చూపుతున్న రైతులు - ఏఈఓ అనిత




దేవరకద్ర ప్రతినిధి, జూన్ 13(తీన్మార్ న్యూస్): వాతావరణంలో వస్తున్న మార్పుల మూలంగా వరి నారును నెల రోజుల పాటు పెంచి నారు పీకి నాటు వేయడానికి అధిక ఖర్చు అవడమే కాక నీటి వాడకం కూడా అధికమవుతుంది. డ్రమ్ సీడర్ పద్ధతి ద్వారా వరి సాగు చేస్తే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు పొందవచ్చు. ఈ నేపథ్యంలో డ్రమ్ సీడర్ తో వరి సాగు చేయుట ఒక ప్రత్యమ్నాయ పద్ధతి.డ్రమ్ సీడర్ తో వరిని నేరుగా పొలంలో విత్తుకోవచ్చునన్ని ఏఈఓ అనిత సూచించారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో డ్రమ్ సీడర్ పద్ధతిలో కావలి సత్యనారాయణ పొలంలో నాట్లు వేయకుండానే డ్రమ్ సీడర్ తో విత్తు పద్ధతి, ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రమ్ సీడర్ పద్ధతిలో నార్లు పెంచి, నాటు వేసే అవసరం లేదని కోరారు. కాబట్టి నాటుకు అవసరమైన కూలీల ఖర్చును ఆదా చేయవచ్చు. ఈ పద్ధతి ద్వారా ఎకరాకు 8 నుంచి 10 కిలోల విత్తనాలు,పంట కాలంలో 20 నుంచి 30 రోజుల ముందే పంట చేతికి వస్తుందని తెలిపారు. ఒక ఎకరాకి మాములు కంటే డ్రమ్ సీడర్ పద్ధతి ద్వారా సాగు చేస్తే 10 బస్తాల ధాన్యం దిగుబడి ఎక్కువ వస్తుంది. కలుపు సమయంలో తప్పని సరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డ్రమ్ సీడర్ ద్వారా వరి సాగుపై గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. డ్రమ్ సీడర్ తో వరి నాటేటప్పుడు సాధారణ పద్ధతిలో కంటే వీలైనంత బాగా చదును చేసుకోవాలని, ఎత్తు పల్లాలు లేకుండా సమాంతరంగా ఉండడం




చాలా అవసరం. పొలంలో నీరు నిలువ ఉండకూడదు కాబట్టి నీరు ఎక్కువైతే బయటకి పోవటానికి ఏర్పాట్లు చేయాలని కోరారు. పెద్దగా ఉన్న పొలాలను చిన్న మడులుగా విభజించుకుంటే చదును చేయడానికి నీరు పెట్టడానికి, విత్తనం చల్లడానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. విత్తే సమయానికి నీరు లేకుండా బురద ఉంటే చాలనీ, ఇసుక శాతం ఎక్కువగా ఉన్న నేలలో విత్తలనుకున్న రోజే ఆఖరి దమ్ము చేసి చదును చేసి పలుచటి నీటి పొర ఉండేటట్లు చూసుకోవాలని అన్నారు. బంక నేలల్లో ఆఖరి దమ్ము చేసి చదును చేసిన మరుసటి రోజు విత్తుకోవచ్చు అన్ని తెలిపారు. రైతులు ఆరుగాలం కష్టిస్తున్నా పెరుగుతున్న పెట్టుబడి కారణంగా వరి సాగులో ఆశించినంత లాభాలు రావడం లేదు. వ్యవసాయ శాఖ అధికారులు సాగులో ఖర్చు తగ్గించే పద్ధతులపై దృష్టి సారించారని తెలిపారు. విత్తన శుద్ధి డ్రమ్ సీడర్ ద్వారా విత్తుకునేటప్పుడు లీటరు నీటికి ఒక గ్రాము కార్బండిజమ్ కలిపినా ద్రావణంలో విత్తనాలను 12 గంటలు నానబెట్టి 24 గంటలు మండెకట్టి కొద్దిగా ముక్కు పగిలిన గింజలను వాడుకోవాలని సూచించారు.

# విద్యా వ్యవస్థను పటిష్టపరుచుకుందాం

- నిరుపేద విద్యార్థులకు సహకారం అందిద్దాం
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి.

వనపర్తి ప్రతినిధి, జూన్ 13(తీన్మార్ న్యూస్): %చీ%వనపర్తి జిల్లాలో విద్యావ్యవస్థను పటిష్టపరచుకుందామని, జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి ఉత్తమ విద్యాను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.%చీ%గురువారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని కస్తూర్బా విద్యాలయాల ప్రత్యేక అధికారులకు, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ, బిసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు జిల్లా విద్యాధికారులతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కావలసిన నివేదికలను తయారు చేసి ఇవ్వాలని అధికారులకు ఆయన సూచించారు. పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు చాలామంది విద్యార్థులు అభ్యర్ధనలు తీసుకువస్తున్నారని అలాంటి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జిల్లా



పరిధిలోని పాఠశాలలో కళాశాలలో వారికి విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించాలని అందుకు సంబంధించిన అనుమతులు తాను తీసుకువస్తానని ఎమ్మెల్యే వారికి సూచించారు. ప్రతి ఒక్కరు నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో విద్యావ్యవస్థను ప్రతిష్టపరిచేందుకు సహయ సహకారాలు అందించాలని ఆయన వారిని కోరారు.

# ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ పనులు మాసం లోపు పూర్తి చేయాలి

రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)

వెంకటాపూర్, జూన్ 13 (తీన్మార్ న్యూస్): పసాద్ స్కీం లో భాగంగా మంజూరు ఐనా ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ పనులను అక్టోబర్ లోపు పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులకు పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు. గురువారం వెంకటపూర్ మండలం పాలంపేట గ్రామలోని ప్రసాద్ స్కీం లో మంజూరు ఐనా ఇంటర్ ప్రేటేషన్ సెంటర్ నిర్మాణ పనులను, పంచాయితీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అదనపు కలెక్టర్ రెవెన్యూ సి హెచ్ మహేందర్ జి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి పనులను త్వరితగతిన నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. రామప్ప దేవాలయం తూర్పు ద్వారం ఎదురుగా 10 ఎకరాల స్థల విస్తీర్ణం లో 61.99 కోట్ల రూపాయలతో గ్లాస్ వర్క్ తో కూడిన ఫుడ్ కోర్ట్ అలంకారాలతో కూడిన సావనీర్ స్టాల్స్ (9 స్టాల్స్) టాయిలెట్ బ్లాక్ – 2, సెక్యూరిటీ క్యాబిన్ – 2, కాంపౌండ్ వాల్ %ఁ% అలంకార గేట్లు పరికరాలతో ఫౌంటెన్ నిర్మాణం, అలంకారంతో వంపు (కాకతీయ శైలి) సంప్ నిర్మాణం పనులను అక్టోబర్ మాసం



లోపు పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. అనంతరం మంత్రి రామప్ప సరస్సును సందర్శించి, నీటి నిల్వ సామర్థ్యం ఆయకట్టు తదితర అంశాలను నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సరస్సు మత్తడి పరిశీలించి వరదల నేపథ్యంలో అధిక వరదలను ఎలా నియంత్రణ అనే అంశాలను పరిగణనలోకి తీసుకొని వాటి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదేళ్ల పాలనలో అంతా హస్తవ్యస్తం

-ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుందాం

- గోపాల్పేట సర్వసభ్య సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూన్ 13(తీన్మార్ న్యూస్): గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పట్టణాలు, పల్లెలు, ప్రభుత్వ పాలన మొత్తంగా హస్తవ్యస్తంగా మారిందని నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో మనందరం సమిష్టి సహాయ సహకారాలతో ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ వెళ్దామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా ఒక్కొక్కటిగా అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని ఆయన పేర్కొన్నారు.మహిళా సంఘాల బలోపేతాన్ని దృష్టిలో ఉంచుకొని పాఠశాలల విద్యార్థులకు దుస్తువులను అందించే అవకాశం కల్పించిందని ఆయన పేర్కొన్నారు. ఏదేమైనా పార్టీలకతీతంగా అందరం కలిసి ముందుకెళ్తే నియోజకవర్గ అభివృద్ధి



అతి త్వరలో సాధిస్తామని ఆయన పేర్కొన్నారు. మండలంలోని ఎంపీటీసీలకు ప్రజాప్రతిలకు శాలువాలతో సన్మానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మండల అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ధర్నా

ఆత్మకూర్, జూన్ 13(తీన్మార్ న్యూస్): అమరచింత మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ నాయకులు గురువారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నా నుద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు పట్టణ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మహిళల మరుగుదొడ్లు, వీధిలైట్లు ఇండ్లపై ఉన్న 11 కె.వి విద్యుత్ లైన్ ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రతి వార్డులో సీసీ సిసి రోడ్ల నిర్మాణాలు ప్రతి వార్డులో డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని నాలుగు ఐదు ఆరు ఏడు వార్డుల్లో మహిళలకు మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ కార్యాలయంలో సాధారణ సమావేశం జరుగుతున్న నేపథ్యంలో మున్సిపాలిటీలోని సమస్యలపై దృష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో సమస్యల పరిష్కారానికి తగినంత బడ్జెట్ కేటాయించాలని వారు కమిషనర్ ను కోరారు. మూడో వార్డులో రింగిరెడ్డి కారా?నా నుండి మహిళా సంఘ భవనం వరకు దేశాయి మెమోరియల్ స్కూల్ వరకు సిసి రోడ్లు నిర్మాణం చేపట్టాలన్నారు. తహశీల్దార్ కార్యాలయం నుండి మాల వీధి వరకు పెద్ద చెరువు కాలువకు అండర్ డ్రైనేజీ నిర్మించాలన్నారు. సమస్యలన్నీ అపరిస్కృతంగా ఉన్నందున వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ హై స్కూల్ సాయి కాంప్లెక్స్ ముందు డ్రైనేజీ నిర్మాణం



చేపట్టాలన్నారు. కొత్త బస్టాండ్ నుండి మస్తు పురం క్రాస్ రోడ్ వరకు ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలన్నారు డివైడర్స్ నిర్మించిన దగ్గర రోడ్డు విస్తరణ చేసి రోడ్డుకు అడ్డంగా ఉన్న పాత పోలీసు తొలగించాలన్నారు. ఈ సమస్యలని ఈ సాధారణ సమావేశంలోనే పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ నూరూల్ మమ్మద్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం, నాయకులు రవీందర్, మల్లేష్, కుతుబ్ నిస్సార్, శ్యాంసుందర్, ఇబ్రాయిల్, ఆనంద్, కుమార్, రసీదు, రఘు తో పాటు పలువురు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్- త్రీ టౌన్ పోలీసులు..!

సిద్దిపేట: నంగునూరు నుండి సిద్దిపేటకు బైరి నరేష్, ఆపిసా సాయి, ఇద్దరినివాసం అక్కనపల్లి గ్రామం, మండలం నంగునూరు. రెండు టాక్టర్ల నెంబర్లు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మ దగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, త్రీ టౌన్ పోలీసులు వెళ్లి మిట్టపల్లి గ్రామ శివారులో పట్టుకున్నారు. త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. టాస్క్ ఫోర్స్ అధికారులు మాట్లాడుతు ఎలాంటి ప్రభుత్వఅనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్, మొరము, మట్టి అక్రమ రవాణా చేసిన మరియు పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగిఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడు తున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్, 8712667445, 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారంఅందించాలని కోరారు.

# ప్రయివేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**ప్రతి పేదవాడికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయం**

**పంచాయితీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ**

**ఐకాన్ ఆఫ్ నాలెడ్జ్ గా అంబేద్కర్ ప్రపంచ దేశాలకు స్ఫూర్తి**



ములుగు, జూన్ 13 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయని ప్రతి పేదవారికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పంచాయితీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం బండారుపల్లి ఆదర్శ పాఠశాలలో పంచాయితీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి 2024-25 విద్య సంవత్సరంలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యా బోధన జరుగుతుందని పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తులు,పాఠ్య పుస్తకాలు,ఉచిత భోజనం, ప్రభుత్వ వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు ఉచిత వసతి తో పాటు కాస్మెటిక్స్ ఇతర సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యా రంగాలకు పెద్దపీట వేసిందని విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు ముడిపడి ఉందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటారని ప్రభుత్వ పాఠశాలలలో వారి ఉజ్వలమైన భవిష్యత్తుకు మొదటి అడుగు పడుతుందని విద్యార్థులు వారి తల్లి తండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేయాలని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులే గొప్ప విజయాలు సాదిస్తున్నారని, మహనీయుల జీవిత చరిత్ర, వారు చేసిన కృషి, సాధించిన విజయాలు విద్యార్థులకు పాఠ్య అంశాలుగా బోధించాలని మంత్రి సూచించారు. గ్రామాలలో ఉండే ప్రాథమిక పాఠశాలలలో అగన్వాడి కేంద్రలలోని చిన్నారులకు ఈ విద్య సంవత్సరం నుంచి ఇంగ్లిష్ మీడియం నర్సరీ విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలు నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్య ద్వారా వచ్చే విజ్ఞానాన్ని ఎవరు దోచుకోలేరని, విజ్ఞానం తరగని నిధి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్య అర్హతలు కలిగిన ఉపాధ్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నారని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాటశాలల్లో అత్యధిక విద్యార్థుల నమోదు కొరకు జూన్ 6 నుండి 19 వరకు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేయాలని ఆమె సూచించారు. 2024-25 విద్య సంవత్సరంలో జిల్లాలో చదివే 19,645 మంది పిల్లలకు ఒక జత ఉచిత ఏక రూప దుస్తులను మహిళ సంఘాల ద్వారా కుట్టించడం జరిగిందని వాటికోసం ప్రభుత్వం ఒక జత కు 75 రూపాయలు చెల్లించడం జరుగుతుందని జిల్లాలో మొత్తం

ఈ విద్య సంవత్సరంలో 1,71,150 ఉచిత పాఠ్య పుస్తకాలకు గాను 1,42,510 పాఠ్య పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, 95,913 ఉచిత నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక వసతుల కల్పించడం కోసం జిల్లా లోని ప్రభుత్వ, లోకల్ బాడీ, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, తెలంగాణ ఆదర్శ పాఠశాల, గురుకులలో 367 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ లను నూతనంగా నియమించి మౌలిక వసతుల కల్పన కొరకు సుమారు రూ. 6.91 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అదే విధంగా ఐటీడీఏ పరిధిలోని 99 ట్రైబల్ వెల్ఫేర్ ప్రాథమిక పాఠశాలల్లో కూడా ఇట్టి పనులను చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగా నేటి వరకు 256 పాఠశాలల్లో ఎంపిక చేసిన అన్ని రకాల పనులు పూర్తి చేస్తున్నాం అని పాఠశాలలో 95% పనులు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విద్య సంవత్సరంలో పాఠశాలలకు 6268 డ్యుయల్ డెస్క్ లు, 449 గ్రీన్ చాక్ బోర్డు లు అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్దులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని వాటి లక్ష్య సాధనకు కృషి చేసి తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలు పెంచే విధంగా విద్యను అభ్యసించాలని విద్యార్దులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ములుగు ఎంపీపీ గంద్ర కోట శ్రీదేవి,డి ఈ ఓ పాణిని, డీఎస్పీ రవీందర్, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, ఎం ఈ ఓ లు, విద్యార్థిన, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలి

**- సేవ్ రంగారెడ్డి ఉద్యమ సంస్థ నిరుద్యోగ ప్రతినిధి బృందం**

**- అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డి కి వినతిపత్రం అందజేత**



రంగారెడ్డి, జూన్ 13(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా విద్యాశాఖలో జరిగిన అక్రమ బదిలీలను వెంటనే రద్దు చేయాలి అని సేవ్ రంగారెడ్డి ఉద్యమ సంస్థ నిరుద్యోగ ప్రతినిధి బృందం గురువారం రోజు రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయ ఖాళీలను అక్రమంగా ఇతర జిల్లాల ఉపాధ్యాయులతో నింపడం అన్యాయం అని, రంగారెడ్డి జిల్లా నిరుద్యోగులు, విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్ట్ ల భర్తీ వల్ల నిరుద్యోగులకు జరిగిన అన్యాయం పై విచారణ జరిపించాలని, జిల్లాలోని నిరుద్యోగులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ని కోరారు. రంగారెడ్డి జిల్లా విద్యాశాఖలో జరిగిన అవకతవకలపై విచారణ చేయాలనీ నిరుద్యోగ ప్రతినిధి గోడుకొండ్ల ప్రవీణ్ ఆధ్వర్యంలో సేవ్ రంగారెడ్డి ఉద్యమ సంస్థ నిరుద్యోగ ప్రతినిధులు డిమాండ్ చేసారు. రంగారెడ్డి జిల్లాలోని ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు అన్ని ఇతర జిల్లా ఉపాధ్యాయుల అక్రమ బదిలీలతో నిండిపోయాయి. నిరుద్యోగ యువకులకు న్యాయంగా దక్కాల్సిన ఖాళీ పోస్టు భర్తీ చేసిన విద్యాశాఖ అధికారులు ఇలా చేయడం వలన భవిష్యత్ లో కూడా ఉద్యోగాలు ఇక రావు,అక్రమంగా వచ్చిన వారిని తిరిగి వెనక్కి పంపాలని జిల్లా నిరుద్యోగ యువకులకు న్యాయం చేయాలని గత అక్టోబర్లో హై కోర్టులో డబ్ల్యు పి 28043/ 2023 ద్వారా స్టే తీసుకరావడం జరిగిందనీ, ఈ అక్రమ బదిలీల వలన రంగారెడ్డి జిల్లాలో 500 పోస్ట్ లు కోల్పోవడం వలన 500 మంది నిరుద్యోగులు ఉద్యోగాలు కోల్పోతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ ప్రమోషన్, బదిలీలు రంగారెడ్డిలో ఆగిపోయాయి కావున సత్వరమే ఈ అంశంపై న్యాయం విచారణ సంబంధిత ప్రత్యేక దర్యాప్తు సంస్థల ద్వారా చేసి స్థానిక రంగారెడ్డి జిల్లా నిరుద్యోగ యువకులకు న్యాయం చేయగలరని విజ్ఞప్తి చేసారు. లేని యెడల రంగారెడ్డి జిల్లా నిరుద్యోగులతో భారీ ఎత్తున్న ధర్నా నిర్వహిస్తామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డి ఇ డి, బి ఇ డి నిరుద్యోగులు గట్టు విజేందర్,పొట్టి మహేష్, రావుల లింగ స్వామి, బత్తుల సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో నేనున్న అంటూ ముందుకు

**- రూ.5000/- రూపాయలు అందజేసిన**

**- కాంగ్రెస్ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్**



నకిరేకల్ ప్రతినిధి, జూన్ 13(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలోని బోగారం గ్రామానికి చెందిన బోగా కిష్టయ్య అనారోగ్యం తో బాధపడుతూ కామినేని హాస్పిటల్ నార్కట్పల్లి లో అడ్మిట్ అయ్యారు. ఈ విషయం కాంగ్రెస్ జిల్లా నాయకులు కూనూరు సాయి కుమార్ గౌడ్ కి తెలియజేయగా వెంటనే నార్కట్పల్లి కామినేని హాస్పిటల్లో డాక్టర్ తో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని రూ. 5000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరటి రమేష్, కునూరు బక్కులు, కునూరు రాజు, గోగు సతీష్, బద్దుల మహేష్, గోగు సాయి, చాల్లమళ్ళ రాజు, బిఎన్ యాదవ్,ఎస్కే మొహిన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే ప్రథమ వర్ధంతి

**- దయాకర్ రెడ్డి వీరాభిమాని గాలి పంపు శ్రీను ఆధ్వర్యంలో**



ఆత్మకూర్, జూన్ 13(తీన్మార్ న్యూస్): ఆత్మకూర్ మండల కేంద్రంలో స్థానిక బాబు జగ్జీవన్ రావు చౌరస్తాలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జనహృదయనేత కొత్తకోట దయాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా దయాకర్ రెడ్డి వీరాభిమాని గాలి పంపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి వీరాభిమానులు పట్నం కురుమూర్తి, మేస్త్రి వెంకటన్న, చిన్న నరసింహులు, దేవరపల్లి కురుమన్న, పెద్ద ఉషన్న, పల్లెకాటి శ్రీను, వేణు, ఎస్.వెంకటన్న, హనుమంతు, ఇంద్రన్న, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నా సహాయం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుంది

**- మండల సమన్వయకర్త తుడి శ్రీనివాసరెడ్డి**

**- మెగా రెడ్డి అభయాసం ద్వారా మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం**



వనపర్తి ప్రతినిధి, జూన్ 13(తీన్మార్ న్యూస్): పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త అయినా చాపల వెంకట్ రెడ్డి అనారోగ్యం తో బుధవారం సాయంత్రం వనపర్తి ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఆకరి శ్వాస విడిచారు. గ్రామ టిఎన్ఆర్, టిఎస్ఆర్ యువసేన నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తూడి శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబంపట్ల ప్రగాఢ సంతాపం తెలుపుతూ, తమకు అండగా ఉంటాము అని ధైర్యం చెబుతూ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం మేఘన్న అభయ హస్తం ద్వారా రూ.5,000/- రూపాయలను గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలచేత అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘుప్రసాద్, మాజీ ప్రజాప్రతినిధులు సత్యరెడ్డి, రాంచంద్రయ్య గౌడ్, కేశవులు, వార్డ్ మెంబెర్స్ నాగన్న యాదవ్, శివారెడ్డి, సీనియర్ నాయకులు శేరిమీది నాగన్న, చాపల శివారెడ్డి, కావాలి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో వాహనదారులు, ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

**- ఇబ్రహీంపట్నం ఎసిపి కె పి వి రాజు**




ఇబ్రహీంపట్నం, జూన్ 13(తీన్మార్ న్యూస్):బీవర్షాకాలం సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలు, వాహనదారులు ప్రమాదాలకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలని ఎ సి పి కె పి వి రాజు తెలిపారు. ప్రజలు వర్షాకాలం సందర్భంగా వర్షం వచ్చేటప్పుడు విద్యుత్ స్తంభాలు, తడి బారి ఉంటాయని విద్యుత్ స్తంభాలను, విద్యుత్తు పరికరాలను ముట్టుకోకూడదని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో వాహనదారులు సరైన జాగ్రత్తలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు తోడ్పడాలన్నారు. తమ వాహనాల టైర్ల గ్రిప్,థ్రెడ్ ఏ విధంగా ఉందో సంబంధిత వాహన నిపుణులతో చెక్ చేసుకోవాలన్నారు. టైర్ల గ్రిప్ బాలేకపోతే వెంటనే మార్చుకోండని సూచించారు. వాహన టైర్ల గాలిని ఎప్పటికప్పుడు చెక్ చేసుకుంటూ ఉండాలన్నారు. వర్షం కురుస్తున్నప్పుడు పరిమిత వేగంతో ప్రయాణించడం ఎల్లవేళలా మంచిదన్నారు. మీ వాహన ఇంజిన్ కండిషన్ ఎలా ఉందో చెక్ చేసుకోవాలని, బ్రేక్స్ పాడ్స్, విండ్ స్క్రీన్ వైపర్ల కండిషన్ ఒకటికి రెండుసార్లు చెక్ చేయించాలన్నారు. ఎప్పుడైనా అవసరం వస్తే మీ వాహనాల్లో ఎమర్జెన్సీ కిట్లు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసుకోవాలని వెల్లడించారు. అత్యవసర సమయాల్లో డైల్ 100 కి కాల్ చేసేలా మీ మొబైల్, మీ వాహనంలో వీలైతే స్పీడ్ డయల్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మీకు, మీ కుటుంబ భద్రత దృష్ట్యా ఈ సూచనలు ఎంతో మంచివని అన్నారు.

# కొత్తకోటలో గురుకుల విద్యార్థులకు ఘనస్వాగతం




దేవరకద్ర, జూన్ 13(తీన్మార్ న్యూస్): కొత్తకోట సాంఘీక గురుకుల పాఠశాలలో కొత్తగా చేరిన 5వ తరగతి వి ద్యార్థులను పాఠశాల ప్రారంభమైన రోజు బెలూ న్లు, స్వీట్లతో ఉపాధ్యాయులు స్వాగతం పలికిన విధానం పలువురిని ఆకర్షించింది. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాలతి మాట్లాడుతూ 4వ తరగతి వరకు ఇంటి వద్ద కుటుంబ సభ్యుల తో కలిసి చదువుకొని గురుకుల పాఠశాలలో చేరే 5వ తరగతి విద్యా ర్థులు పాఠశాల వాతావరణానికి అలవాటు పడటానికి కొంత ఇబ్బంది పడుతుంటారు. ఈ ఇబ్బందులకు పరిష్కారం దిశగా గురుకుల సొసైటీ అదేశానుసారంగా కొత్తకోట సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి గోడలపై ఆకర్షణీయమైన పెయింటింగ్స్, జంతువులు, పూలు, కార్టూన్స్, డెకొరేటివ్ స్టికెర్స్ని అతికించడం జరిగిందని దీనికి సహకరించిన హిందీ ఉపాధ్యాయురాలైన జ్యోతి, రేణుకలను ప్రిన్సిపాల్ మాలతి అభినందించారు.

# పాఠశాల పునఃప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్న ఎం.వి.రామన్ పాఠశాల

**- స్వాగతం పలికిన పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపల్ ఆన్సి శ్రీధర్ గౌడ్**





ఆత్మకూర్, జూన్ 13(తీన్మార్ న్యూస్): పాఠశాల పున ప్రారంభ సందర్భంగా ఆత్మకూరులోని ఎం.వి రామన్ పాఠశాలలో పునః ప్రారంభ వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ రిబ్బన్ కటింగ్ చేసి విద్యార్థులకు స్వాగతం పలికారు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తినుబండారాలను అందిస్తూ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు సరైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని 2024 -25 సంవత్సరానికి పాఠశాలకు 100% హాజరుతో ఉత్తమ ఫలితాలను పొందేలా విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు స్వాగత శుభాకాంక్షలు తెలియజేశారు.

# జన నాయకునికి ఘన నివాళి

**- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణి**



ఆత్మకూర్, జూన్ 13(తీన్మార్ న్యూస్): ఆత్మకూర్ పట్టణ కేంద్రంలో మక్తల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జనహృదయనేత కొత్తకోట దయాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని దయాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూర్చాలని మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో దయాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి దయాకర్ రెడ్డి అభిమానులు నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకొని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లను పంపిణీ చేశారు. అదే విధంగా స్థానిక శ్రీ షిరిడి సాయి మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీత దయాకర్ రెడ్డి, కొత్తకోట కార్తిక్ రెడ్డి, జగదాంబ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, రామ లక్ష్మారెడ్డి, ఆర్ పరమేశ్, తులసిరాజ్ యాదవ్, రహమతుల్లా, అశోక్ రావు, ఎస్.టి.డి శ్రీనివాసులు, ప్రతాపరెడ్డి, జంగం వెంకటేష్, తిరుపతయ్య గౌడ్, తూంపల్లి రాములు, అక్కల ఆంజనేయులు, చిన్న రాముడు, నర్సింలు, దయాకర్ రెడ్డి, వీర అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు కనకయ్యకు పరామర్శ



రాజాపేట, జూన్ 13(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా టిఆర్.9 న్యూస్ ఛానల్ భారత్ జయహో ప్రతినిధి రాజాపేట మండల జర్నలిస్టు ఉపాధ్యక్షులు తిప్పారం కనకయ్య మాతృమూర్తి, తిప్పారం పార్వతమ్మ 6వ, తేదీన మరణించగా, గురువారం స్వగృహమైన కొమురవెల్లి మండలంలోని రాం సాగర్ కు వెళ్లి కుటుంబాన్ని పరమర్శించిన ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చి మాతృమూర్తి తిప్పారం పార్వతమ్మ చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు కోయ బాలరాజు, పాకనాటి కొండల్, కోండూరి వెంకటయ్య, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# పొలం చుట్టూ కడీలను ధ్వంసం చేసిన వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు





రాజాపేట, జూన్ 13(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం, బేగంపేట గ్రామానికి చెందిన బిచ్చాల సత్తమ్మ కు చెందిన సర్వేనెంబర్ 173 లో వున్న ఒక ఎకరం భూమి ఫెన్సింగ్ కడిలను ధ్వంసం చేసిన వారిపై చర్య తీసుకోవాలంటే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు గురువారం తెలిపారు. భర్త బిచ్చాల బాలయ్య సాదా బైనమా ద్వారా 1998 లో కొనుగోలు చేసినట్లు, తహశీల్దార్ కార్యాలయం ద్వారా ఆంధ్రప్రదేశ్ పాస్బుక్కులు చేసుకున్నట్లు, కాస్తు, ఖబ్జా తామే ఉన్నట్లు,ధరణి ద్వారా కొత్త పాస్ బుక్కు రాలేదని, ధరణి పట్టాదార్ పాస్ బుక్ కోసం మీ సేవ ద్వారా దరఖాస్తు చేసినట్లు వివరించారు. అట్టి కాగితాలు విచారణలో ఉన్నవని, ఖాస్తు కబ్జా లో ఉన్న భూమి లోకి పాత పడ్డదారులు మహమ్మద్ యాకూబ్, మహమ్మద్ షబానా అనే ఇద్దరు వ్యక్తులు కొంతమందిని పిలిపించి తమ పొలం చుట్టూ ఉన్న కడిలను ధ్వంసం చేశారని, తమనే బెదిరిస్తున్నారన్నారు. తమ భర్త సంపాదించిన ఆస్తి అక్రమంగా తీసుకుంటే తమకు చావు తప్పదని, న్యాయం చేయాలనీ కోరుతూ పొలంలో కడిలు పగల గొట్టిన వారిపై కేసు నమోదు చేయాలనీ ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అమ్మ ఆదర్శ కమిటీలు దేశానికి ఆదర్శం

**- ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు**



ఇబ్రహీంపట్నం, జూన్ 13(తీన్మార్ న్యూస్): అమ్మ ఆదర్శ కమిటీలు దేశానికి ఆదర్శం అని ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆ దిశగా అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ బడుల రూపురేఖలను మార్చే దిశగా అడుగులు వేయడం హర్షణీయమని మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి అన్నారు. గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రసంగం ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రులకు నమ్మకాన్ని పెంచే విధంగా వుందని వారన్నారు. ఇప్పటికే అన్ని బడుల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు పూర్తికావచ్చాయని, ఏకరూప దుస్తులను కూడా బడులు తెరిచేనాటికే అందించడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యపడిందని వారన్నారు. మహిళలు ఉన్నత విద్యను అభ్యసించి స్వశక్తితో ఎదగాలని వారన్నారు. ప్రభుత్వ బడులలో ఉన్నత అర్హతలతో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉండి నాణ్యమైన బోధన అందిస్తున్నారని తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించి పిల్లలను చేర్పించాలని వారు కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ మంఖాల అనురాధ, సీనియర్ ఉపాధ్యాయులు పొగాకు సురేష్, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఆనంద్, సరిత, శైలజ, నళిని కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టిఐ పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు అసెంబ్లీ ఇంచార్జీ నియామకం

**ఏలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు**



మహబూబ్ నగర్ జిల్లా, జూన్ 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రం, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోనీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన సమావేశంలో సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటీ శ్రీనివాస్ ముదిరాజ్ ఆదేశానుసారం ఆర్టీఐ పీసీ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులుగా ఏర్పుల నాగరాజుని, అలాగే మహబూబ్ నగర్ అసెంబ్లీ ఇంచార్జీ పి.రాజుని నియమించి, నియామక పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ మహబూబ్నగర్ జిల్లాలో అన్ని అసెంబ్లీ మరియు మండల కమిటీలు వేసి యువకులను చట్టాల పరంగా అవగాహన కలిగి కల్పించి, వాళ్లలో చైతన్యం కలిగించి, ప్రశ్నించే వ్యక్తులుగా తయారుచేసి సమాజంలో అన్యాయం నీ, అవినీతిని నిర్మూలించడమే సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ పనిచేస్తుందని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో గత మూడేళ్ల క్రితం నుంచి కమిషనర్ ల పదవి విరమణ అయినప్పటికీ వారి స్థానంలో కొత్తవారిని నియమించకపోవడం వలన కొన్ని వేల దరఖాస్తులు గల అప్పిల్లు పెండింగ్లో ఉన్నాయి. కావున తక్షణమే కమిషనర్లను నియమించి, పాలనలో పారదర్శకత రావడం వలన అవినీతినీ అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సంద వెంకటేష్ తదితరులు ఆర్టిఐపిసి కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామారెడ్డిపల్లి గ్రామ శివారులో ఎక్సైజ్ అధికారుల దాడులు

**ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం**

**రెండు వందల లీటర్ల గుడుంబా పానకం ధ్వంసం**

**తయారీదారుడిని అరెస్ట్ చేసిన అధికారులు**

**పరకాల ఎక్సైజ్ సీఐ పి. తాతాజీ వెల్లడి**







పరకాల, జూన్ 13 (తీన్మార్ న్యూస్): పరకాల మండలంలోని కామారెడ్డి పల్లి గ్రామ శివారులో దాడులు నిర్వహించి ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, రెండు వందల లీటర్లు గుడుంబా తయారీ కై నిల్వ ఉంచిన షుగర్ పానకంను ధ్వంసం చేసి అల్లె రాజు తండ్రి శ్రీను గ్రామం అలియాబాద్ అనేవ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగింది. తరువాత అతడిని పరకాల తాసిల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగింది. ఈ దాడులలో పరకాల ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ సీఐ పి. తాతాజీ, లక్ష్మణ చారి, హెడ్ కాన్స్టేబుల్, ప్రశాంత్, కాన్స్టేబుల్, వరుణ్ రెడ్డి, కాన్స్టేబుల్ లు పాల్గొన్నారు.

# విద్యుత్ కొనుగోళ్లు... పై నోటీసులు

హైదరాబాద్: యాదాద్రి విద్యుత్ ప్లాంటు నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోలు విషయంలో లోతుగా దర్యాప్తు చేస్తోంది జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిషన్. ఇందులో భాగంగా మాజీ సీఎం కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసింది. ఇందులో మీ పాత్ర ఏమిటో వివరించాలని అందులో ప్రస్తావించింది. ఈనెల 15 లోపు వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొంది. ఆ నోటీసులపై స్పందించారు మాజీ సీఎం కేసీఆర్. వచ్చేనెల 30 వరకు విచారణకు హాజరుకాలేనని వివరణ ఇచ్చారు. ఈ విషయాన్ని జస్టిస్ నరసింహారెడ్డి వెల్లడించారు. ఛత్తీస్‌గడ్ నుంచి విద్యుత్ కోనుగోళ్ల వ్యవహారంపై దర్యాప్తు తీవ్రం చేసింది జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిషన్. ఇందులోభాగంగా మాజీ సీఎం కేసీఆర్ సహా 25 మందికి కమిషన్ నోటీసులు ఇచ్చింది. బీఆర్కే భవన్‌లో ఇంధన శాఖ మాజీ కార్యదర్శి అరవింద్ కుమార్, మాజీ ట్రాన్స్ కో-జెన్ కో సీఎండీ ప్రభాకర్ రావును కమిషన్ విచారణ చేసింది. సుమారు గంటన్నరపాటు వివిధ అంశాలపై వివరాలు కోరినట్టు తెలుస్తోంది. కేసీఆర్ ప్రభుత్వం తొలినాళ్లలో చత్తీస్‌గడ్‌తో విద్యుత్ ఒప్పందం కుదుర్చుకుంది. దీనివల్ల ప్రభుత్వంపై దాదాపు 1300 కోట్ల రూపాయల ఆర్థిక భారం పడిందని ప్రభుత్వం చెబుతోంది.కేంద్రం నుంచి తక్కువ ధరకు విద్యుత్ ఇస్తున్నా, ఎలాంటి టెండర్లు లేకుండా అధిక ధరకు ఛత్తీస్‌గడ్ నుంచి విద్యుత్ కొనుగోలు చేసింది అప్పటి బీఆర్ఎస్ సర్కార్. 2014 నవంబరు మూడున దీనిపై ఇరు రాష్ట్రాలు ఒప్పందం చేసుకున్నాయి . ఈ వ్యవహారంలో ఫిక్స్‌డ్, వేరియబుల్ ఛార్జీలకు సంబంధించి తీవ్ర దుమారం రేగింది. అంతేకాదు ఛత్తీస్‌గడ్ ఈఆర్సీలో కేసు నడుస్తోంది. తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అసెంబ్లీ విద్యుత్ కొనుగోళ్లపై చర్చ జరిగింది. ఈ వ్యవహారంలో ఏ విచారణకైనా సిద్ధమని బీఆర్ఎస్ స్పష్టం చేసింది. దీంతో జస్టిస్ నరసింహారెడ్డి అధ్యక్షతన కమిషన్ ఏర్పాటు చేసింది రేవంత్ సర్కార్.

# బీఈడీలో 96 శాతం ఉత్తీర్ణత

హైదరాబాద్: తెలంగాణలోని బీఈడీ కళాశాలల్లో ప్రవేశాలకు నిర్వహించిన టీఎస్ఎడ్‌సెట్-2024 ఫలితాలు నేడు (జూన్ 11న) విడుదలయ్యాయి. హైదరాబాద్ మాసబ్‌ట్యాంకులోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ ఆర్ లింబాద్రి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ నవీన్ మిట్టల్ కలిసి ఫలితాలను విడుదల చేశారు. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచారు. అభ్యర్థులు తమ ఎడ్‌సెట్ హాల్‌టికెట్ నెంబరు, పుట్టినతేదీ వివరాలు నమోదుచేసి ర్యాంకు కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షలో మొత్తం 96.90 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. గతేడాది ఎడ్‌సెట్ పరీక్షకు 27,495 మంది అభ్యర్థులు హాజరుకాగా.. 26,994 అభ్యర్థులు (98.18%) ఉత్తీర్ణత సాధించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మే 23న రెండు సెషన్లలో టీజీఎడ్‌సెట్-2024 పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి సెషన్‌లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండో సెషన్‌లో ప్రవేశపరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 33,879 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సెషన్‌లో నిర్వహించిన పరీక్షకు 16,929 మందికి గానూ 14,633 మంది, రెండో సెషన్ 16,950 మందికి గానూ 14,830 మంది అభ్యర్థులు హాజరయ్యారు. మొత్తం 87% హాజరుశాతం నమోదైంది. ఈ ఏడాది నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎడ్‌సెట్ పరీక్షల బాధ్యత చేపట్టింది. ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష ద్వారా రెండేళ్ల బీఎడ్ (బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్) కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. రాష్ట్రంలోని బీఈడీ కళాశాలల్లో మొత్తం 14285 బీఈడీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

# సామాజిక బాధ్యతగా ఉచితవైద్య శిబిరాలు

**మెడికవర్ ఆసుపత్రి ప్రధాన డాక్టర్ గుర్రం కిరణ్**

జగిత్యాల :సామాజిక బాధ్యతగా కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు వైద్యాన్ని చేరువ చేస్తున్నామని ఆసుపత్రి ప్రధానవైద్యులు గుర్రం కిరణ్ అన్నారు. కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, జగిత్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంయుక్త ఆద్వర్యంలో మంగళవారం నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులకు ఉచిత గుండె వైద్య శిభిరం నిర్వహించారు.

ఈ శిభిరంలో 120 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు చేశారు. ఆసుపత్రి గుండె వైద్యులు డాక్టర్ రామనాథం, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు అందించారు.


ఈ సందర్భంగా మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి సెలవులతో సంబంధం లేకుండా రాత్రి పగలనే తేడా లేకుండా సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పెండెం మహేందర్, ఉపాధ్యక్షులు మర్రిపెల్లి గంగరాజం, కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్, జాయింట్‌సెక్రటరీ మర్రిపల్లి సాగర్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, చంద్రశేఖర్, సాయితేజ, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయురాలు డా. సదాలక్ష్మిని అభినందించిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**ఉత్తమ సేవలకు దక్కిన గౌరవం**

జగిత్యాల: జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న అనంతల సదాలక్ష్మి (తాటికొండ లక్ష్మీ నాగయ్య) కు డాక్టరేట్ లభించడం పట్ల జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష , జిల్లా విద్యాధికారి బి జగన్ మోహన రెడ్డి అభినందనలు తెలిపారు. సామాజిక సేవా రంగాలలో అనేక ఏళ్లుగా నిస్వార్థంగా ఆమె అందిస్తున్న సేవలకు గాను ఢిల్లీలోని హోటల్ సరోవర్ లో ఈనెల 8వ తేదీన వాషింగ్టన్ డిజిటల్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎల్లో ఎచీవర్స్ కార్యక్రమంలో భాగంగా యూనివర్సిటీ ప్రముఖుల చేతుల మీదుగా సదాలక్ష్మికి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా పిఆర్టీయూ టీఎస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాల్ల అమర్నాథ్ రెడ్డి, బోయినపల్లి ఆనందరావులు ఈ విషయాన్ని కలెక్టర్ డీఈఓలకు వివరించారు.ఈ మేరకు సదాలక్ష్మి సేవలను ప్రశంసిస్తూ జిల్లా కలెక్టర్ షేక్ యూస్మిన్ భాష జిల్లా విద్యాధికారి బి జగన్మోహన్ రెడ్డి లు అభినందనలు తెలిపారు. ముందు ముందు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈసంధర్భంగా సదాలక్ష్మీ మాట్లాడుతూ డాక్టరేట్ తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. అందరి ఆశీస్సులతో కుటుంబ సభ్యుల సహకారంతో మరిన్ని సేవలు అందించేందుకు సిద్ధమవుతానన్నారు. తనకు అభినందనలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# కాళేశ్వరం విచారణ.. జస్టిస్ చంద్ర ఘోష్ కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంపై విచారణ ప్రక్రియ కొనసాగుతోంది. ప్రాజెక్ట్‌లో జరిగిన అవకతవకలపై జస్టిస్ చంద్ర ఘోష్ కమిటీ విచారణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే ప్రాజెక్టును సందర్శించిన కమిటీ.. ఇప్పుడు విచారణను వేగవంతం చేసింది. ఈ క్రమంలో ఇవాళ 20 మందికిపైగా తాజా, మాజీ అధికారులు కమిషన్ ముందు హాజరయ్యారు. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ ఎంక్వైరీ కమిషన్ జస్టిస్ చంద్ర ఘోష్.. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మూడు బ్యారేజీలు సంబంధించి సమాచారం తెలుసుకున్నానని తెలిపారు. 25 జూన్ లోపు విచారణకు వచ్చిన అందరూ అఫిడవిట్ ఫైల్ చేయాలి అని చెప్పాను జరిగిన, తెలిసిన అంశాలను అఫిడవిట్ రూపంలో సమాధానం ఇవ్వాలని చెప్పాం. తప్పుడు అఫిడవిట్ ఇచ్చినట్లు తేలితే చట్టపరంగా చర్యలు ఉంటాయి” అని చంద్ర ఘోష్ స్పష్టం చేశారు.

ఇంజనీర్లతో నిన్న, ఈ రోజు సమావేశం జరిపాను.రేపటి నుంచి ఏం చేయాలన్నది అనే దానిపై లిస్టు రెడీ చేస్తాం. త్వరలో నిర్మాణ సంస్థలను పిలుస్తాం. ప్రతీ ఒక్కరూ నిబంధనల ప్రకారమే వ్యవహరించాలి. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులో అధికారులు ఉంటే వాళ్లకు నోటీసులు ఇస్తాము. బ్యారేజీలు సరిగ్గా పనిచేస్తే ప్రజలకు ఎంతో లాభం జరుగుతుంది. ఎక్కడో ఏదో తప్పుడు లెక్కల వల్ల ఇలా జరిగిందనిపిస్తోంది. బ్యారేజీల వల్ల లాభం తప్ప నష్టం లేదు అని అనిపిస్తోంది.

# మున్నేరు రిటర్నింగ్ వాల్ పనులను పరిశీలించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం: ఖమ్మం జిల్లా దానవాయిగూడెంలో మున్నేరు రిటర్నింగ్ వాల్ నిర్మాణ పనులను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మంత్రి మాట్లాడుతూ - యుద్ధప్రాతిపదికన పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతిభావంతులైన వర్కర్లను నియమించి పనుల్లో లోపాలు తలెత్తకుండా చూడాలి. ఇప్పటికే నాలుగు నెలల సమయం వృధా అయింది...ఫుల్ టైం నిర్మాణ పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయండి. పదిరోజుల్లో మళ్ళీ వస్తా... పనుల్లో పురోభివృద్ధి లేకపోతే బాధ్యుల పై చర్యలు.... పనుల్లో నాణ్యత లోపించిన ఊరుకునేది లేదు. రెవెన్యూ అధికారులు మున్నేరు కు ఇరువైపులా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి ఇరిగేషన్ అధికారులకు అప్పగించండి. గోళ్ళపాడు సైడ్ డ్రెన్ల మాదిరిగా మున్నేరు సైడ్ డ్రైన్ లను నిర్మించండి. స్టార్టింగ్ పాయింట్... ఎండింగ్ పాయింట్ లను గుర్తించి సైడ్ డ్రైన్ ల నిర్మాణ పనులను చేపట్టాలి... తద్వారా మురికి నీరు మున్నేరు లో చేరకుండా ఉంటుందని అన్నారు.

# భారత ఆర్థిక పురోభివృద్ధిలో యువతదే కీలకపాత్ర

**తెలంగాణ జార్ఖండ్ గవర్నర్ సిపి రాధాకృష్ణన్ ఘనంగా తెలంగాణ ఉద్యన విశ్వవిద్యాలయం మూడవ స్నాతకోత్సవం**

సిద్దిపేట: 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల స్థూల జాతీయోత్పత్తిగా ఎదిగేందుకు భారత్ కు పుష్కల అవకాశాలు ఉన్నాయని, ఇది వికసిత్ భారత్ ద్వారా సాధ్యం అవుతుందని, అందులో యువత ప్రముఖ పాత్ర పోషించాలని తెలంగాణ, జార్ఖండ్ రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ అన్నారు. సిద్దిపేట జిల్లా ములుగు లో జూన్ 11వ తేదీన జరిగిన కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం మూడో స్నాతకోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్ మాట్లాడుతూ. భారత స్థూల జాతీయోత్పత్తికి 18% పైగా వ్యవసాయమే ఆధారమైన నేపథ్యంలో మరింత వృద్ధిరేటుకై ప్రభుత్వం సహజ, సేంద్రియ వ్యవసాయానికి మరింత మద్దతునిస్తుందని తెలిపారు. వ్యవసాయంతోపాటు ఉద్యాన అటవీ రంగాలకు ప్రాధాన్యత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో 70% పైగా గ్రామీణులకు ప్రధాన ఆదాయ వనరు వ్యవసాయమే అని, 82 శాతం పైగా చిన్న సన్నకారు రైతులే అని పేర్కొన్నారు. విద్యార్థులు విజయమే ధ్యేయంగా ముందుకు సాగాలని కష్టాలు ఎదురైతే విరామం ఇవ్వచ్చు కానీ వెనుక తిరిగొద్దని గవర్నర్ పిలుపునిచ్చారు. పెద్దగా ఆలోచించాలని వాటిని చేరుకునేందుకు ఆరంభం సైతం చేరువ అంతే పెద్దగా ఉండాలని అన్నారు. ప్రపంచంలో అబ్రహం లింకన్, నరేంద్ర మోడీ ప్రపంచంలో తనదైన ముద్ర వేశారని, పేదరికం ఆకలి బాధతో కొట్టుమిట్టాడుతున్న జనాలకు వాటి నుంచి విముక్తి కల్పించిన గొప్ప వ్యక్తి భారత ప్రధాని నరేంద్ర మోడీ అని గవర్నర్ పేర్కొన్నారు. చదువుతో సహా ప్రతి అంశంలో నాణ్యతను చూపించినట్టయితే విజయం తథ్యమని అందుకు అనేక ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు. విద్యలో నాణ్యతను పెంపొందించేందుకు రాజ్ భవన్ ఎప్పుడు సిద్ధంగానే ఉంటుందని ఈ సందర్భంగా గవర్నర్ తెలిపారు.

తరుగుతున్న సాగు నేల, సహజ వనరులు, పంటల ఉత్పాదకత అలాగే పర్యావరణ మార్పుల నేపథ్యంలో సుస్థిర ఆహార, పోషక భద్రత సాధించడంతోపాటు సూపర్ ఎకానమిక్ పవర్ గా భారత్ ఎదిగేందుకు టెక్నాలజీ ఆధారిత వ్యవసాయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ వి. గీతాలక్ష్మి అన్నారు. స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ. ప్రెసిషన్ ఫామింగ్, బిగ్ డేటా, కృత్రిమ మేదస్సు, రోబోట్స్, డ్రోన్స్, రిమోట్ సెన్సింగ్ వంటి ఆధునిక వ్యవసాయ విజ్ఞానాన్ని రైతులకు పరిచయం చేయాలని, దాని ద్వారా పంటల ఉత్పాదకత పెరుగుతుందని ఆమె అన్నారు. పంట కోతనంతరం 20 నుంచి 30 శాతం దిగుబడి నష్టం జరుగుతున్న నేపథ్యంలో, పంట ఉత్పత్తుల మేలైన నిల్వలకు కావాల్సిన సదుపాయాల్ని కల్పించుకోవాలని అన్నారు. స్పీడ్ బ్రేకింగ్ ఉంటాయి ఆధునిక పరిజ్ఞానంతో తక్కువ వ్యవధి ఉండే నూతన రకాల అభివృద్ధి రెండు మూడు సంవత్సరాల్లోనే పూర్తవుతుంది అన్నారు. జీన్ ఎడిటింగ్, జీన్ పిరమిడ్ పద్ధతుల ద్వారా చలిని, అధిక వేడిని, నీటి ఎద్దడిని తట్టుకునే పంట రకాల రూపకల్పన సుసాధ్యమని పేర్కొన్నారు. ఉపాధి కోసం ఎదురుచూసే వ్యక్తిగా కంటే ఉపాధి కల్పించే శక్తిగా విద్యార్థులు ఎదగాలని డాక్టర్ గీతా లక్ష్మి పేర్కొన్నారు. దేశంలో వ్యవసాయ, ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమలకు పుష్కల భవిష్యత్తు ఉన్న నేపథ్యంలో నైపుణ్యాభివృద్ధిపై విద్యార్థులు దృష్టి సారించాలని నైపుణ్యభారత్ కు సైతం ఇది దోహదం చేస్తుందని ఆమె తెలిపారు. కష్టపడే లక్షణం విద్యార్థులు అలవర్చుకుంటే విజయం తప్పక వరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ శ్రీమతి బి. నీరజ ప్రభాకర్ స్వాగత ఉపన్యాసం, అలాగే అభివృద్ధి నివేదికను గవర్నర్ కు విన్నవించారు.మేలైన ఉద్యాన మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన శిక్షణ ఉద్యాన విశ్వవిద్యాలయం విద్యార్థులకు అందిస్తుందని, అలాగే క్షేత్రస్థాయిలో రైతులకు సాంకేతిక సలహాలు అందిస్తూ వెన్నుదన్నుగా నిలుస్తుందని ఆమె తెలిపారు. తెలంగాణలో రైతులు సాగు చేస్తున్న బాలనగర్ సీతాఫలం, ఆర్మూరు పసుపు తోపాటు మరికొన్ని స్థానిక పంటలకు భౌగోళిక గుర్తింపు, రైతు వంగడాల రిజిస్ట్రేషన్, పామ్ ఆయిల్ పై పరిశోధనలు, ప్రధాన ఉద్యాన పంటల్లో సేంద్రీయ సాగు, నూతన రకాల అభివృద్ధి ఆమె తెలిపారు. రైతులకు శాస్త్రీయతతో కూడిన ఉద్యాన దర్శిని ప్రచురణతో పాటు గ్రామాల దత్తత, విస్తరణ కార్యక్రమాల ద్వారా రైతులకు నూతన ఉద్యాన పరిజ్ఞానాన్ని అంద అందజేస్తున్నట్లు డాక్టర్ నీరజ ప్రభాకర్ తెలిపారు. విద్యార్థులకు బంగారు పతకాల ప్రధానం,
బీఎస్సీ హానర్స్ హార్టికల్చర్ లో అత్యధిక ఓజిపిఏ సాధించినందుకు గాను 2023 బ్యాచ్ కు చెందిన ఆర్, వరలక్ష్మి మూడు బంగారు పతకాలు అందుకున్నారు. బిఎస్సి హానర్స్ ఫారెస్ట్రీలో పిసిసిఎఫ్ గోల్డ్ మెడల్ కె. రవళి,గోల్డ్ మెడల్ కె. ప్రత్యూష అందుకున్నారు. ఎమ్మెస్సీ హార్టికల్చర్ లో అన్ని విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను ఎస్కేఎల్ టి ఎస్ హెచ్ గోల్డ్ మెడల్, అలాగే విద్యార్థినిలలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను, ఇంకా కూరగాయల విభాగంలో టాపర్గా నిలిచినందుకుగాను గాను ఎం.మాళవిక మూడు గోల్డ్ మెడల్స్ కైవసం చేసుకున్నారు. పండ్ల శాస్త్ర విభాగంలో జివిస్ దివ్య, పూల శాస్త్ర విభాగంలో పీ. విద్య శ్రీ, అలాగే ఔషధ, సుగంధ ద్రవ్య పంటల విభాగంలో పి.మహేశ్వరి గోల్డ్ మెడల్స్ అందుకున్నారు. విద్యార్థులకు డిగ్రీ పట్టాలు ప్రధానం.
ఈ మూడవ స్నాతకోత్సవంలో 156 మంది కి ఉద్యాన డిగ్రీ, 50 మందికి ఫారెస్ట్ డిగ్రీ, 45 మందికి ఉద్యాన పీజీ, 30 మంది ఫారెస్ట్ పీజీ, అలాగే మరో ఆర్గుకి పీహెచ్డ్ డాక్టరేట్ పట్టాలు ప్రధానం.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి వర్సిటీ డాక్టర్ ఏ భగవాన్, డీన్ డాక్టర్ ఎం. రాజశేఖర్, పరిశోధన సంచాలకులు డాక్టర్ కిరణ్, డిఎస్ఏ డాక్టర్ విజయ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ శ్రీనివాసన్, ఉద్యాన శాఖ కమిషనర్ అశోక్ రెడ్డి, బోర్డు మెంబర్ డాక్టర్ ఆర్కే మాథుర్, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మలేరియా వ్యతిరేక మాసోత్సవం పై అవగాహన కార్యక్రమం

మద్దికేర: మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారిణులు డాక్టర్ శ్రీలక్ష్మి,డాక్టర్ రాగిణి ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఆశాడే కార్యక్రమం ను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు మాతా శిశు మరణాలు నివారించడానికి గర్భవతులకు ఫోన్ నెంబర్లను సేవ్ చేయించాలని,మెసేజ్లను వినిపించాలని మరియు మాత శిశు ఆరోగ్య సేవలపై అవగాహన పెంచాలని తెలియజేశారు.అధిక ప్రమాద సంకేతాలు ఉన్న గర్భవతులను మరియు రక్తహీనత గల గర్భవతులను గుర్తించి తగిన చికిత్స వైద్యాధికారులచే అందజేయాలని సూచించారు.ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఐదు సంవత్సరం లోపల పిల్లలు ఉన్న వారికి అతిసార, విరేచనాలు నివారణకు కృషి చేయాలని వారు తెలియజేశారు.అనంతరం ప్రతి సంవత్సరం జూన్ మాసంలో నిర్వహించే మలేరియా వ్యతిరేక మాసోత్సవాలపై ఆశా కార్యకర్తలకు అవగాహన కలిగించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలు దోమతెరలు వాడాలని,దోమలు పుట్టకుండా,కుట్టకుండా పరిసరాలు పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని,ప్రతి సాయంత్రం వేపాకు పొగ పెట్టుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా,ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ,సూర్య నారాయణ,ల్యాబ్ టెక్నీషియన్ విజయ కుమార్,ఫార్మసిస్ట్ జ్యోతిబాయ్,హెల్త్ ప్రొవైడర్లు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విమాన ప్రమాదంలో మలావీ ఉపాధ్యక్షుడు పాటు తొమ్మిది మంది దుర్మరణం

న్యూఢిల్లీ : తూర్పు ఆఫ్రికా దేశమైన మలావీ ఉపాధ్యక్షుడు సౌలోస్ చిలిమా (51) విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఆయన భార్యతో సహా విమానంలో ప్రయాణిస్తున్న తొమ్మిది మంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మలావీ అధ్యక్షుడు లాజరస్ చక్వేరా కార్యాలయం మంగళవారంనాడు ఈ విషయాన్ని అధికారికంగా ధ్రువీకరించింది. ఒకరోజు జాతీయ సంతాప దినంగా ప్రకటించారు. సంఘటన వివరాల ప్రకారం, మలావీ మాజీ అటార్నీ జనరల్ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు చిలిమా సహా మరో తొమ్మిది మంది సైనిక విమానంలో ప్రయాణిస్తుండగా సోమవారం అదృశ్యమైంది. ప్రతికూల వాతావరణం కారణంగా ఉత్తర నగరమైన జుజులో విమానం ల్యాండ్ కావడంలో విఫలమైంది. దీంతో రాజధాని లిలాంగ్వేకి తిరిగి రావాలని సందేశం అందింది. కానీ విమానం తిరిగి రాకుండానే అదృశ్యం కావడంతో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు పర్వత ప్రాంతంలో విమానం శకలాలను కనుగొన్నారు. ఒక్కరు కూడా ప్రాణాలతో బయటపడకపోవడంతో మలావీలో విషాద ఛాయలు అలముకున్నాయి. ఇది అత్యంత హృదయవిదారకరమైన సంఘటన అని, ఈ విషయం తెలియజేయడానికి విచారం వ్యక్తం చేస్తున్నానని చక్వేరా తెలిపారు.

# రవాణా శాఖ లో చట్టానికి లోబడి రెవెన్యూ పెంచేందుకు చర్యలు తీసుకోండి

**స్కూల్ బస్సుల ఫిట్నెస్ పై తనిఖీలు నిర్వహించాలి.**
**ఎన్ ఫోర్స్ మెంట్ ను బలోపేతం చేసి చెక్ పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉంచాలి**
**రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలి**
**– మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్ : రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన రవాణా శాఖ ఉన్నతాధికారులతో సచివాలయంలో కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షా సమావేశం జరిగింది సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారులు, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు , ఆర్టీవో లు తదితర అధికారులు పాల్గొన్నారు.. సమావేశంలో ప్రధానంగా చట్టానికి లోబడి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రెవెన్యూ పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యల పై అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశా నిర్దేశం చేశారు.. త్రైమాసిక టాక్స్ వసూలు కు సంబంధించి తక్కువగా నమోదు చేసిన వివిధ జిల్లాల అధికారులకు తమ పనితీరు మెరుగుపర్చుకోవాలని సూచించారు. 100 శాతం పన్ను వసూలు చేసిన జిల్లా అధికారులను అభినందించారు. సమావేశానికి రాని అధికారులపై నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని అధికారులను ఆదేశించారు. రవాణా శాఖ మంత్రి గా మొదటి శారు డిటిసి లో సమావేశాన్ని ఏర్పాటు చేశామని అధికారులు హుందాగా వ్యవహరిస్తూ రవాణా శాఖ గౌరవాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ భవనాల్లో నడుస్తున్న రవాణా శాఖ కార్యాలయాలకు కావల్సిన సొంత భవనాల కోసం ల్యాండ్ సెర్చ్ చేయాలని ముఖ్యమంత్రి గారితో చర్చించి సొంత భవనాల సమస్య పరిష్కారించుకుంటామని హామీ ఇచ్చారు. అధికారులు రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని సూచించారు. ఆదాయ అన్వేషణలో విచక్షణ రహితంగా వేధింపుల వల్ల కాకుండా చట్ట ప్రకారమే వ్యవహరించాలని సూచించారు .జిల్లాల్లో విధిగా వాహనాలు తనిఖీ చేయాలని ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్లు పూర్తి చేయాలని సూచించారు. అధికారులు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ప్రస్తుతం ఉన్న రవాణా శాఖకు సంబంధించిన వాహనాలను ఒకే గూటికి తీసుకొచ్చే విధంగా స్టిక్కరింగ్ ఉండేలా చూసుకోవాలన్నారు. రోడ్డు భద్రత పై రవాణా శాఖ అన్ని స్కూల్ లు ,కాలేజీల్లో రోడ్డు సేఫ్టీ అవగాహన కల్పించేలా ప్రత్యేక ఏర్పాట్లు ఉంటేనే ఫిట్నెస్ సర్టిఫికెట్ ఇవ్వాలని సూచించారు.
ప్రతి స్కూల్ బస్సును తనిఖీ చేయాలని డ్రైవర్లకు ,స్కూల్ బస్సులకు కచ్చితంగా ఫిట్నెస్ ఉంటేనే రోడ్డు ఎక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్డు భద్రత పై రవాణా శాఖ అధికారులు జిల్లాలో కలెక్టర్ ప్రాభవిక వ్యక్తులతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు. వారం రోజుల పాటు స్కూల్ లు ,కాలేజీల్లో ఈ కార్యక్రమాలు చేయాలని తెలిపారు.ప్రతి విద్యార్థికి రోడ్డు భద్రత పై కనీస అవగాహన ఉండేలా చూసుకోవాలన్నారు. స్కూల్ బస్సు కి సంబంధించి డ్రైవర్ ,క్లీనర్ , బస్సు సమయాలు తెలిపే విధంగా ప్రతి పాఠశాల యాజమాన్యం స్కూల్ బస్ యాప్ లో అప్డేట్ చేస్తే పూర్తి సమాచారం తల్లిదండ్రులకు తెలిసేలా ప్రమాదాలు నివారించేందుకు ఆస్కారం ఉంటుందని పలువురు అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకొచ్చారు. దాంతో పాటు గతంలో కారు డోర్ లకు బ్లాక్ ఫిలిం గ్లాస్ ఉన్న వాటిపై విధిగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు.. రాష్ట్ర సరిహద్దుల వద్ద ఉన్న చెక్ పోస్టులను ఎన్ ఫోర్స్ మెంట్ ను మరింత బలపరిస్తే అవినీతికి ఆస్కారం లేకుండా ఆదాయాన్ని పెంచుకోవచ్చని సూచించారు. సీజ్ అయిన వాహనాలకు సంబంధించి పాలసీ లో ఉన్న విధంగా వ్యవహరించాలని వాహనాలను భద్రపరిచే ప్రదేశలపై జిల్లా పోలీస్ అధికారులతో కొఆర్డినేట్ చేసుకోవాలన్నారు. హైదరాబాదు ఆటో రిక్షా లపై ప్రస్తుతం ఉన్న పాలసీ తో పాటు సిఎన్జి , ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేలా రూపొందించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ,రిజిస్ట్రేషన్ విషయంలో అవినీతికి ఆస్కారం లేకుండా డిసెంట్రలైజ్ ఎలా ఉంటుందనే దానిపై అధ్యయనం చేయాలని సూచించారు. అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తామని ఏదైనా బిన్న ఆలోచన వస్తె తన దృష్టికి తీసుకురావాలన్నారు.
సమావేశంలో స్పెషల్ సెక్రటరీ విజయేంద్ర బోయి ,రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ ,జాయింట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు ప్రవీణ్ ,రమేష్ మమత గార్లు పాల్గొన్నారు.

# కార్పస్ ఫండ్ రూ. 50 వేల చెక్కు

జగిత్యాల, జగిత్యాల జిల్లా కొడిమ్యల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కుటుంబానికి జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కార్పస్ ఫండ్ కింద మంజూరు కాబడిన 50 వేలు రూపాయల చెక్కును ఆంజనేయులు భార్యకు అందజేశారు..మృతుడు ఆంజనేయులు కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సత్యం,బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..

# బడ్జెట్ కసరత్తు ప్రారంభం...

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం 2024–, 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్ కోసం ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ఆర్థికశాఖ అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు కోరింది. ఈనెల 18వ తేదీ వరకు ఆయా శాఖల ద్వారా ప్రతిపాదనలు చేరాలని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2024,–25 సంవత్సరానికి మొత్తం రూ.2,75,891 కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ను పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. మొత్తం బడ్జెట్లో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు, మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా పేర్కొంది.ఈ బడ్జెట్లో ఎన్నికల హామీల అమలు కోసం ప్రభుత్వం రూ.53,196 కోట్లు ప్రతిపాదించింది. వ్యవసాయానికి రూ.19,746 కోట్లు, నీటిపారుదల కోసం రూ.28,024 కోట్లను ప్రతిపాదించారు. ఇలా నాలుగు నెలల కాలానికి ఓటాన్ అకౌంట్ను రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకున్నందున జూలై నెలాఖరులోపు పూర్తి స్థాయి బడ్జెట్ కోసం కసరత్తు చేస్తోంది. ఉభయసభలు ఈ బడ్జెట్కు ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. అయితే ఈసారి పూర్తి స్థాయి బడ్జెట్ కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతా పథకాలు, ఇటీవల ముఖ్యమైన ప్రకటనలను దృష్టిలో పెట్టుకోవాలని ఈ బడ్జెట్కు రూపకల్పన చేయాలని సిఎం నిర్ణయించినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే అన్ని శాఖలు వివిధ పథకాల పద్దులకు సంబంధించిన క్షుణ్ణంగా సమీక్షించుకొని ప్రతిపాదనలు ఇవ్వాలని స్పష్టం చేసింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు దాదాపుగా 6.71 లక్షల కోట్ల అప్పుల భారం ఉండగా వరుసగా ఎఫ్ఆర్ఎంబి పరిధిలో అవకాశాల మేరకు అప్పుల మీద అప్పులు చేస్తూ బాండ్లు తాకట్టు పెడుతూ పాలన కొనసాగిస్తోంది. ఇప్పటికే ఆరునెలల్లో ఎఫ్ఆర్ఎంబి పరిధికి మించి రూ.12,905 కోట్ల అప్పులు చేసింది. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలతో కలిపి చెల్లింపులకు రేవంత్ ప్రభుత్వం సగటున రోజుకు రూ.290 కోట్ల మేరకు చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది. దీంతోపాటు కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు భారీగా పేరుకుపోవడంతో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. వాటికి తోడు ఆగస్టు 15వ తేదీ లోపు రైతు రుణమాఫీకి రూ.33,000 కోట్ల నుంచి రూ.35,000 కోట్ల వరకు అవసరమని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ హామీని కచ్చితంగా అమలు చేసి తీరాల్సిందేనని, నిధుల సేకరణకు ప్రణాళిక రూపొందించాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించడంతో, ఆర్థిక శాఖ అధికారులు కసరత్తు చేపట్టారు. ఈ క్రమంలోనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణమాఫీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనికి రిజర్వ్ బ్యాంకు అంగీకరించాల్సి ఉంటుంది. లేదంటే ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అలాగే రైతుల పంట బీమాకు ప్రభుత్వం ఏటా 2వేల కోట్ల ప్రీమియం చెల్లించాల్సి ఉంది. రాష్ట్రంలో 1.32కోట్ల ఎకరాల్లో పంటలు సాగు అవుతుండగా 2019 నుంచి ఫసల్ బీమా అమల్లో లేదు. ఇప్పుడు ప్రభుత్వం పంటల బీమాకు ప్రీమియం భరించాల్సి ఉంది. ఇకపోతే రైతుబంధు ఖరీఫ్ పంటల సాగు ప్రారంభమైనా ఇంకా ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జమ ప్రారంభించలేదు. ఈ నేపథ్యంలోనే పూర్తి స్థాయి బడ్జెట్లో హామీల అమలుకు ఎంత కేటాయిస్తారు? ఆదాయం పెంపుపై ఎలాంటి చర్యలు చేపట్టారన్నది త్వరలోనే తేలనుంది.ఫిబ్రవరిలో నాలుగు నెలల కాలానికి ఓటాన్ అకౌంట్కు అనుమతి తీసుకున్నందున జూలై నెలాఖరులోపు పూర్తి స్థాయి బడ్జెట్కు మరో 45 రోజులు మాత్రమే గడువు ఉన్న తరుణంలో పూర్తి స్థాయి బడ్జెట్ రూపకల్పన చేసేలా ఆర్థికశాఖ కసరత్తు ప్రారంభించింది. అందులో భాగంగా పూర్తి స్థాయి బడ్జెట్ రూపకల్పన ప్రక్రియలో భాగంగా ఆర్థికశాఖ అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలను కోరింది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి సంబంధించి ఆయా శాఖల పనితీరు సూచికల ఆధారంగా నిర్దేశించిన లక్ష్యాల పూర్తి వివరాలను ఇవ్వాలని ఆర్థికశాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్య పథకాలకు బడ్జెట్ ప్రతిపాదనల్లో తగిన కేటాయింపులు చేయాలని నిర్ణయించింది. బడ్జెట్ అంచనాలకు తగిన హేతుబద్ధత ఉండాలని ఆర్థిక శాఖ తెలిపింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి రాష్ట్ర అవసరాలను పరిగణనలోకి తీసుకొని వీలైనన్ని ఎక్కువ నిధులు పొందేలా స్పష్టమైన మార్గదర్శకాలకు లోబడి ప్రతిపాదనలు తయారు చేయాలని ప్రభుత్వం తెలిపింది. బడ్జెట్ కసరత్తుపై తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. కేవలం పథకాలకు సంబంధించిన వ్యయ ప్రతిపాదనలను మాత్రమే ఇవ్వాలని ఆర్థికశాఖ తెలిపింది. నిర్వహణ వ్యయానికి సంబంధించి గతంలో ఇచ్చిన ప్రతిపాదనల ఆధారంగా కేటాయింపులు చేయాలని పేర్కొంది.

# హైదరాబాద్ హోటళ్లలో కల్తీ.. మంత్రి వార్నింగ్

హైదరాబాద్: ఆహార కల్తీ చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని.. నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. హోటల్స్ అసోసియేషన్లతో జరిగిన సమావేశంలో పాల్గొన్న మంత్రి.. హోటల్స్ యజమానులు చేసిన పలు విజ్ఞప్తులపై సానుకూల స్పందించారు. "హైదరాబాద్ బిర్యానికి అంతర్జాతీయంగా గుర్తింపు ఉంది. హైదరాబాద్ను మెడికల్ టూరిజం హబ్గా తీర్చిదిద్దుతున్నాం. ఫుడ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను పెంచుతున్నాం. హోటళ్ల యజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వర్క్ షాప్ల నిర్వహణతో పాటు అవగాహన సదస్సులను నిర్వహిస్తాం" అని మంత్రి రాజనర్సింహ వెల్లడించారు.
కాగా, పురుగులు పట్టిన పిండి.. చింతపండు, బూజు పట్టిన క్యారెట్లు.. గడువు తీరిన సాస్.. కిచెన్లలో అపరిశుభ్రత.. ఇలా జిల్లా పరిధిలో ఉన్న రెస్టారెంట్లు, హోటళ్లు, ఫుడ్ కోర్టుల్లో లభించే ఆహారం ప్రజారోగ్యానికి హానికరంగా మారింది. ఫుడ్ సేఫ్టీ అధికారులు వారం రోజులుగా తనిఖీలు నిర్వహిస్తున్నా మొక్కుబడిగా మారాయన్న విమర్శలు ఉన్నాయి. ఇటీవల హైదరాబాద్లోని పలు రెస్టారెంట్లు, హోటళ్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించగా సాచిపోయిన, బూజు పట్టిన ఆహార పదార్థాలు వెలుగుచూడడం ఆందోళన కలిగిస్తోంది.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా

రాజన్న సిరిసిల్ల: కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ కు ఇచ్చిన హామీలను డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్న భోజనం పథకం వర్కర్స్ యూనియన్ మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లతోపాటు పదివేల రూపాయల వేతనాలు చెల్లించాలని,ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి మధ్యాహ్న భోజ కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నారని ఉద్యోగ భద్రత పని భద్రత లేకుండా చేస్తున్నారని, కార్మికుల యొక్క న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వచ్చేనెల ఐదో తారీకు సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు

# రేరా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

హైదరాబాద్: సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఛైర్మన్, సభ్యులు కలిసారు. సీఎంను చైర్ పర్సన్ జస్టిస్ రాజశేఖర్ రెడ్డి, సభ్యులు ప్రదీప్ కుమార్ రెడ్డి పల్లె, రీటైర్డ్ ఐఏఎస్ చిత్రా రాంచంద్రన్ కలిసారు. రేరా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సీఎం సూచించారు. రేరా చట్టం అమలు ద్వారా కొనుగోలుదారులు మోసపోకుండా చట్టాన్ని అమలుచేయాలని అన్నారు.

# పాకిస్తాన్ అదృష్టం మామూలుగా లేదుగా..
## తట్టాబుట్టా సర్దుకోవాల్సిందే..!




టీ20 ప్రపంచకప్ 2024లో పాకిస్తాన్ గ్రూపు దశ నుంచే ఇంటి ముఖం పట్టే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే రెండు మ్యాచుల్లో ఓడిన పాకిస్తాన్ సూపర్-8 అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది.

కెనడా పై విజయం సాధించినా ఐర్లాండ్‌తో జరిగే ఆఖరి మ్యాచ్‌లో భారీ తేడాతో గెలవాల్సిన అవసరం ఉంది. అలా గెలిచినా కూడా ఇతర జట్ల సమీకరణాల ఆధారంగానే టోర్నీలో ముందు అడుగు వేసే అవకాశం ఉంది.

అయితే.. జూన్ 16న ఫ్లోరిడా వేదికగా ఐర్లాండ్‌తో పాకిస్తాన్ గ్రూపు దశలో ఆఖరి మ్యాచ్ ఆడనుంది. అసలు ఈ మ్యాచ్ జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం ఫ్లోరిడాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో పలు చోట్ల వరదలు వచ్చి ఇళ్లలోకి నీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో ఎమర్జెన్సీని విధించారు. వాన, వరద ఉధృతి ఎక్కువ అయ్యే సూచనలు ఉండడంతో అత్యవసరం అయితే తప్ప ప్రజలను బయటకు రావొద్దని అక్కడి ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసింది. మరో నాలుగైదు రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో ఐర్లాండ్‌తో మ్యాచ్ గనుక రద్దు అయితే పాకిస్తాన్ ఇంటి ముఖం పట్టాల్సి ఉంటుంది.

ఇలా జరిగినా పాక్ ఇంటికే..

ఫ్లోరిడా వేదికగా జూన్ 14న యూఎస్ఏ-ఐర్లాండ్, జూన్ 15న భారత్-కెనడా, జూన్ 16న ఐర్లాండ్, పాకిస్తాన్ జట్ల మధ్య మ్యాచులు జరగాల్సి ఉంది. భారీ వర్షాల నేపథ్యంలో ఈ మ్యాచ్‌లు జరుగుతాయే లేదో చెప్పలేని పరిస్థితి ఉంది. సూపర్-8కు చేరే క్రమంలో అమెరికా, పాకిస్తాన్‌లకు ఈ మ్యాచులు చాలా కీలకంగా మారింది.

జూన్ 14న జరగాల్సిన అమెరికా, ఐర్లాండ్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయినా సరే పాక్ ఇంటి ముఖం పట్టాల్సిందే. ఎందుకంటే గ్రూపు ఏ నుంచి భారత్ సూపర్ 8కి చేరుకుంది. మిగిలిన ఒక్క స్థానం కోసం పాక్, అమెరికా మధ్య గట్టి పోటీ ఉంది. అయితే.. అమెరికా రెండు మ్యాచులు గెలవడంతో ఆ జట్టు ఖాతాలో నాలుగు పాయింట్లు ఉన్నాయి.

వర్షం కారణంగా ఐర్లాండ్ మ్యాచ్ రద్దు అయితే అప్పుడు అమెరికా జట్టు పాయింట్ల సంఖ్య ఐదుకు చేరుకుంటుంది. అదే జరిగితే పాకిస్తాన్ తమ ఆఖరి మ్యాచ్‌లో గెలిచినా ఆ జట్టు ఖాతాలో నాలుగు పాయింట్లే ఉంటాయి. అప్పుడు అమెరికా తదుపరి దశకు చేరుకుంటుంది.

కాగా.. సౌత్ ఫ్లోరిడా నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన విమానాలు రద్దు చేశారు. ఈ క్రమంలో శ్రీలంక జట్టు వెస్టిండీస్ వెళ్లడం ఆలస్యం కానుంది. ఇప్పటికే టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన లంక జట్టు తన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో తలపడనుంది. వెస్టిండీస్‌లో జరిగే ఈ మ్యాచ్ కోసం లంక జట్టు బయలు దేరాల్సి ఉండగా ప్రతికూల వాతావరణం కారణంగా విమానాలు రద్దు కావడంతో వాయిదా పడింది.

# పూర్వ వైభవం దిశగా వెస్టిండీస్



ప్రస్తుతం స్వదేశంలో జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌లో రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన వెస్టిండీస్ వరుస విజయులతో దూసుకుపోతుంది. ఈ ఎడిషన్‌లో కరీబియన్ టీమ్ పపువా న్యూ గినియా, ఉగాండ, తాజాగా న్యూజిలాండ్‌పై ఘన విజయాలు సాధించి గ్రూప్-సి నుంచి సూపర్-8కు అర్హత సాధించిన తొలి జట్టుగా నిలిచింది.

ఈ టోర్నీలో ఏమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగిన విండీస్.. హ్యాట్రిక్ విజయాలు సాధించి టైటిల్ ఫేవరెట్లలో ముందు వరుసలో నిలిచింది. ఈ టోర్నీకి ముందు విండీస్ పరిస్థితి అంత ఆశాజనకంగా లేదు. జట్టులో అందరూ విధ్వంసకర వీరులే అయినప్పటికీ, ఆ జట్టు 2023 వన్డే వరల్డ్‌కప్‌కు, 2022 టీ20 వరల్డ్‌కప్‌కు అర్హత సాధించలేకపోయింది. ప్రస్తుత ప్రపంచకప్‌లో విండీస్ మెరుపు ప్రదర్శనల వెనక ఆ జట్టు కోచ్ డారెన్ సామీ కీలకపాత్ర పోషిస్తున్నాడు. రెండు సార్లు (2012, 2016) విండీస్‌ను ప్రపంచ ఛాంపియన్‌గా నిలిపిన సామీ.. ప్రస్తుత వరల్డ్‌కప్‌లో కోచ్‌గా తన మార్కును చూపిస్తున్నాడు. సామీ ఆధ్వర్యంలో విండీస్ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుంది. స్వదేశంలో ఆడుతుండటం విండీస్‌కు అదనంగా కలిసొస్తుంది.

ఇదిలా ఉంటే, సూపర్-8కు ఇదివరకే అర్హత సాధించిన వెస్టిండీస్ గ్రూప్ దశలో తమ తదుపరి మ్యాచ్‌ను జూన్ 19న ఆడనుంది. సెయింట్ లూసియా వేదికగా జరిగే ఆ మ్యాచ్‌లో కరీబియన్ టీమ్ ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడనుంది. సూపర్-8 రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్.. సౌతాఫ్రికాను ఢీకొంటుంది.

# ఇరగదీస్తున్న సిరాజ్ మియా.. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో..!



ప్రస్తుతం జరుగుతున్న టీ20 వరల్డ్‌కప్ 2024లో టీమిండియా పేసర్, హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ మొహమ్మద్ సిరాజ్ బౌలింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ ఇరగదీస్తున్నాడు.

ఈ టోర్నీలో ఇప్పటివరకు జరిగిన మూడు మ్యాచ్‌ల్లో అతను రెండుసార్లు బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు (ఆన్ ఫీల్డ్ అద్భుతమైన ప్రదర్శనతో పాటు క్లిష్టమైన క్యాచ్‌లు అందుకున్నందుకు ఇచ్చే అవార్డు) గెలుచుకున్నాడు. తొలుత ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ అవార్డు గెలుచుకున్న సిరాజ్ మియా.. తాజాగా యూఎస్ఏతో జరిగిన మ్యాచ్‌లో మరో మారు బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డుకు ఎంపికయ్యాడు. ఆన్ ఫీల్డ్‌లో అద్భుతమైన ప్రదర్శనలకు గుర్తుగా టీమిండియా మేనేజ్‌మెంట్ ఈ అవార్డు బహుకరిస్తుంది.

సిరాజ్ మొదటి సారి అవార్డు గెలుచుకున్నప్పుడు ఓ కుర్రాడు మెడల్‌ను బహుకరించగా.. రెండో సారి టీమిండియా మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ మెడల్‌ను ప్రధానం చేశాడు. స్పెషలిస్ట్ పేసర్‌గా గుర్తింపు తెచ్చుకున్న సిరాజ్ మెగా టోర్నీలో రెండు సార్లు బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు గెలుచుకోవడంతో టీమిండియా అభిమానులు హర్షం? వ్యక్తం చేస్తున్నారు. పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో సిరాజ్ బ్యాటింగ్‌లోనూ చాలా ఉపయోగకరమైన పరుగులు చేశాడు. ఆ మ్యాచ్ ఆఖర్లో సిరాజ్ చేసిన 7 పరుగులు టీమిండియా గెలుపుకు దోహదపడ్డాయి. ఆ మ్యాచ్‌లో టీమిండియా పాక్‌పై 6 పరుగుల తేడాతో గెలుపొందింది.

ఇదిలా ఉంటే, ప్రస్తుత వరల్డ్‌కప్‌లో టీమిండియా ఆడిన మూడు మ్యాచ్‌ల్లో గెలిచి గ్రూప్-ఏలో టాపర్‌గా సూపర్-8కు అర్హత సాధించింది. భారత్.. గ్రూప్ దశలో తమ చివరి మ్యాచ్‌ను జూన్ 15న కెనడాతో ఆడనుంది. ఫ్లోరిడాలో జరిగే ఈ మ్యాచ్ భారతకాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌కు వరుణుడు ముప్పు పొంచి ఉన్నట్లు అక్కడి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది.

మరోవైపు గ్రూప్-ఏలో మూడు మ్యాచ్‌ల్లో ఒక మ్యాచ్ ఓడి, మరో మ్యాచ్ టై కావడంతో పాకిస్తాన్ సూపర్-8 అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఈ గ్రూప్‌లో పాక్ యూఎస్ఏ నుంచి గట్టి పోటీ ఎదుర్కొంటుంది. యూఎస్ఏ తదుపరి ఐర్లాండ్‌తో ఆడబోయే మ్యాచ్‌లో గెలిచినా.. లేక ఆ మ్యాచ్ రద్దైనా ఆ జట్టే సూపర్-8కు అర్హత సాధిస్తుంది.

# సూపర్-8లో భారత్ ఆడేది ఈ టీమ్స్‌తోనే..
## ఆ రెండు జట్లతో యమ డేంజర్



భారత క్రికెట్ జట్టు బుధవారం(జూన్ 12) ఆతిథ్య జట్టు %ఖూూ%ని 7 వికెట్ల తేడాతో ఓడించి వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన అమెరికా నిర్ణీత 20 ఓవర్లలో 110 పరుగులు చేసింది. అనంతరం టీమిండియా 18.2 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 111 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ 50, శివమ్ దూబే 31 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. నాలుగు వికెట్లు తీసిన అర్ష్‌దీప్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు లభించింది. ఈ హ్యాట్రిక్ విజయాలతో టీమ్ ఇండియా సూపర్ 8కి చేరుకుంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా తర్వాత సూపర్ 8కి చేరిన మూడో జట్టుగా టీమిండియా నిలిచింది. ఇప్పుడు రానున్న మ్యాచ్‌ల్లో మిగిలిన 5 బెర్తుల కోసం మొత్తం 4 గ్రూపుల జట్ల మధ్య హెూరాహెూరీ పోరు జరగనుంది. టీమ్ ఇండియా సూపర్ 8లోకి ప్రవేశించడంతో ఈ రౌండ్‌లో మ్యాచ్ లు కూడా దాదాపు ఖరారయ్యాయి. టీమ్ ఇండియా సూపర్ 8 స్టేజ్ లో పటిష్ఠమైన ఆస్ట్రేలియాతో తలపడనుంది.

టీమ్ ఇండియా జూన్ 15న కెనడాతో చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత టీమ్ ఇండియా సూపర్ 8 రౌండ్‌ను ప్రారంభించనుంది. సూపర్ 8లో ఆస్ట్రేలియాతో టీమిండియా తలపడనుంది. జూన్ 24న సెయింట్ లూసియాలోని డారెన్ స్యామీ నేషనల్ క్రికెట్ స్టేడియంలో టీమిండియా వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య మ్యాచ్ జరగనుంది. భారతీయ కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది. సూపర్ 8లో ఆసీస్ తో సహా టీమిండియా మొత్తం మూడు మ్యాచ్ లు ఆడనుంది. ఆసీస్ కన్నా ముందే జూన్ 20న ఆఫ్ఘనిస్థాన్‌తో టీమిండియా మ్యాచ్ ఆడే అవకాశం ఉంది. గ్రూప్-సి నుంచి ఇప్పటికే వెస్టిండీస్ సూపర్ 8కు క్వాలిఫై అయిపోయింది. రెండో టీమ్‌గా ఆఫ్ఘనిస్థాన్ ఉండే ఛాన్స్ ఎక్కువగా ఉంది. ఇక జూన్ 22న గ్రూప్-డీలో రెండో స్థానంలో నిలిచే టీమ్‌తో టీమిండియా మ్యాచ్ ఆడనుంది. గ్రూప్-డీ నుంచి ఇప్పటికే దక్షిణాఫ్రికా సూపర్ -8 కు అర్హత సాధించింది. రెండో స్థానం కోసం బంగ్లాదేశ్, నెదర్లాండ్స్ జట్లు పోటీ పడుతున్నాయి. ఈ రెండు టీమ్స్‌లో ఏదో ఒక టీమ్‌తో టీమిండియా తమ రెండో సూపర్ 8 మ్యాచ్‌ను ఆడనుంది.

అంటే సూపర్- 8 స్టేజ్ లో భారత్ కు గట్టిపోటీనే ఎదురుకానుంది. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఆఫ్గనిస్తాన్ జట్లు టీ20ల్లో ఎంత డేంజరో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. పైగా ఈ సూపర్ 8 మ్యాచ్‌లన్ని వెస్టిండీస్‌లోనే నిర్వహించనున్నారు. అక్కడి పిచ్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉంటాయి కాబట్టి టీమిండియా మరింత అప్రమత్తంగా ఉండాల్సి ఉంది. ఈ స్టేజ్ లో కనీసం రెండు మ్యాచ్ లు గెలిసినా టీమిండియా సెమీస్ చేరినట్లే.

# ఆస్ట్రేలియా అలాంటి పని చేస్తే.. నిషేధం తప్పదు!




ఆస్ట్రేలియా ప్లేయర్లు మైదానంలో ఎంత అద్భుతంగా రాణిస్తారో.. మైకుల ముందు అంతే నోటిదురుసు ప్రదర్శిస్తుంటారు. తమకు ఐసీసీ ఈవెంట్స్‌లో ఎక్కువ సక్సెస్ రేటు ఉందనో లేక అహంకారమో తెలీదు కానీ..

అప్పుడప్పుడు తమ నోటికి పని చెప్పి, సరికొత్త వివాదాలకు తెరలేపుతుంటారు. ఇప్పుడు ఆస్ట్రేలియా మాజీ ప్లేయర్ టిమ్ పైన్ కూడా అలాంటి పనే చేశాడు. ఇంగ్లండ్ జట్టు తర్వాతి దశకు చేరుకోకుండా.. స్కాట్లాండ్‌తో జరిగే మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేయాలంటూ కుండబద్దలు కొట్టాడు. దీంతో.. ఈ అంశం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో పెను సంచలనంగా మారింది.

టిమ్ పైన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు

ఈ టోర్నీ నుంచి ఇంగ్లండ్ జట్టుని బయటకు పంపించేందుకు.. స్కాట్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు ఫలితాలను తప్పకుండా తారుమారు చేయాలని టిమ్ పైన్ చెప్పాడు. దీనిపై వివాదం చెలరేగగా.. తానేమీ జోక్ చేయడం లేదని మరోసారి స్పందించాడు. ఆసీస్ తప్పకుండా ఆ మ్యాచ్ ఫలితాల్ని తారుమారు చేయాల్సిందేనని, దీనిపై తాను సీరియస్‌గానే ఉన్నానని అన్నాడు. అలాగని ఆసీస్ ఓడిపోవాలని తాను కోరుకోవడం లేదని పేర్కొన్నాడు. స్కాట్లాండ్ రన్‌రేట్ మరీ దెబ్బపడకుండా.. మోస్తరు తేడాతో ఆ జట్టుపై విజయం సాధించాలని చెప్పాడు. ఫలితంగా.. ఇంగ్లండ్ ఈ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుందని పైన్ చెప్పుకొచ్చాడు.

అలా చేస్తే చర్యలు తప్పవు ఒకవేళ టిమ్ పైన్ చెప్పినట్లు ఆస్ట్రేలియా జట్టు స్కాట్లాండ్‌తో జరిగే మ్యాచ్‌లో ఫలితాలను ఉద్దేశపూర్వకంగా తారుమారు చేస్తే.. అప్పుడు ఐసీసీ రంగంలోకి దిగి కఠిన చర్యలు తప్పకుండా తీసుకుంటుంది. ముఖ్యంగా.. కెప్టెన్ మిచెల్ మార్ష్‌కే ఎక్కువ దెబ్బ పడే ఛాన్స్ ఉంది. ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.11 ప్రకారం.. అతనిపై కనీసం రెండు మ్యాచ్‌ల నిషేధం పడుతుంది. ఒకవేళ అదే జరిగితే.. తదుపరి దశలో (సూపర్-2) జరగబోయే రెండు మ్యాచ్‌లకు మిచెల్ మార్ష్ దూరంగా ఉండాల్సి ఉంటుంది. అప్పుడు ఆస్ట్రేలియా జట్టుకి పెద్ద నష్టమే వాటిల్లుతుంది. కాబట్టి.. ఆసీస్ జట్టు పైన్ చెప్పినట్లు రిస్క్ చేయకపోవడమే మంచిది.

ఇంగ్లండ్ పరిస్థితి ఇది

ఈ వరల్డ్‌కప్ టోర్నీలో ఇంగ్లండ్ పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. తొలి మ్యాచ్ రద్దై, రెండో మ్యాచ్‌లో ఓడిపోవడంతో.. కేవలం ఒక్క పాయింట్‌తో గ్రూప్-బీలో మూడో స్థానంలో ఉంది. మరోవైపు.. ఆస్ట్రేలియా మూడు విజయాలతో సూపర్-8కు అర్హత సాధిస్తే.. స్కాట్లాండ్ 5 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఇంగ్లండ్ సూపర్-8కు అర్హత సాధించడం దాదాపు అసాధ్యం. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా.. స్కాట్లాండ్ రన్‌రేట్ (౦2.164)ని ఇంగ్లండ్ (-1.800) అందుకోవడం కష్టమే. ఒకవేళ స్కాట్లాండ్ భారీ తేడాతో ఘోర పరాజయం ఎదుర్కుంటే.. అప్పుడు లెక్కలు మారొచ్చేమో!

# రన్స్ 0, వికెట్లు 0, క్యాచులు 0... ఆటలో
## అరటిపండుగా మారిన రవీంద్ర జడేజా...



టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నీలో మొదటి మూడు మ్యాచుల్లో గెలిచి సూపర్ 8 రౌండ్‌కి అర్హత సాధించింది భారత జట్టు. అయితే ఇప్పటిదాకా టీమిండియా బ్యాటర్ల నుంచి టాప్ క్లాస్ పర్ఫామెన్స్ రాలేదు.

న్యూయార్క్ పిచ్ మీద భారత బౌలర్లు చెలరేగిపోవడంతో మ్యాచులు గెలుస్తూ వచ్చింది టీమిండియా. ఫ్లోరిడాలో కెనడాతో మ్యాచ్ ఆడే భారత జట్టు, ఆ తర్వాత సూపర్ 8 రౌండ్ కోసం వెస్టిండీస్ బయలుదేరి వెళ్తుంది. అప్పుడు బౌలర్లతో పాటు బ్యాటర్లు కూడా రాణిస్తేనే టీమిండియా విజయాలు అందుకోగలుగుతుంది...

విరాట్ కోహ్లీ పేలవ ఫామ్, భారత జట్టును తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. అయితే విరాట్ కోహ్లీ ఫీల్డింగ్‌లో అయినా అక్కడక్కడా కనిపిస్తున్నాడు. అయితే ఆల్‌రౌండర్‌గా టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నీలో చోటు దక్కించుకున్న రవీంద్ర జడేజా ఇంతవరకూ అసలు ఎలాంటి పర్ఫామెన్స్ చూపించలేకపోయాడు. బ్యాటింగ్‌లో జడేజా పరుగులు చేసింది లేదు. బౌలింగ్‌లో వికెట్ తీసింది లేదు. అలాగే ఫీల్డర్‌గా ఒక్క క్యాచ్ అందుకుందీ లేదు..

ఐర్లాండ్‌తో మ్యాచ్‌లో ఓ ఓవర్ బౌలింగ్ చేసిన రవీంద్ర జడేజా 7 పరుగులు ఇచ్చాడు. పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో గోల్డెన్ డకౌట్ అయిన రవీంద్ర జడేజా, 2 ఓవర్లు బౌలింగ్ చేసి 10 పరుగులు ఇచ్చాడు. యూఎస్ఏతో జరిగిన మ్యాచ్‌లో అసలు రవీంద్ర జడేజాకి బాల్ కూడా ఇవ్వలేదు కెప్టెన్ రోహిత్ శర్మ..

'రవీంద్ర జడేజా అసలు టీమ్‌లో ఉన్నాడా? ఉన్నా ఆటలో అరటిపండు అయ్యాడా? యూఎస్ఏతో మ్యాచ్‌లో రవీంద్ర జడేజాకి ఒక్క ఓవర్ కూడా ఇవ్వలేదు. శివమ్ దూబే కూడా బౌలింగ్ చేశాడు. అతను భారీగా పరుగులు ఇచ్చినా, జడేజాకి బంతి ఇవ్వకపోవడం ఏంటి? జడేజాలో కాన్ఫిడెన్స్ అస్సలు కనిపించడం లేదు..

రవీంద్ర జడేజాపైన కెప్టెన్ రోహిత్ శర్మకు నమ్మకం పోయిందా? లేక జడ్డూయే బౌలింగ్ చేయడానికి ఇష్టపడడం లేదా? అర్థం కావడం లేదు. వెస్టిండీస్‌లో జడ్డూ కీలకంగా మారతాడని అనుకుంటున్నా..' అంటూ చెప్పుకొచ్చాడు టీమిండియా మాజీ క్రికెటర్, కామెంటేటర్ ఆకాశ్ చోప్రా..

# ఇండోపాక్ మ్యాచ్‌కు వేదికైన అమెరికా క్రికెట్ స్టేడియం కూల్చివేత..

న్యూయార్క్: అమెరికాలో ప్రస్తుతం టీ20 వరల్డ్‌కప్ మ్యాచ్‌లు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ టోర్నీ కోసం న్యూయార్క్‌లో నసావు కౌంటీ క్రికెట్ గ్రౌండ్ ను ఆగమేఘాల మీద నిర్మించారు. ఇప్పుడు ఇక ఆ స్టేడియంను కూల్చివేయనున్నారు. న్యూయార్క్ లో జరగాల్సిన మ్యాచ్‌లు ముగియడంతో ఆ స్టేడియాన్ని క్లీన్ చేసేందుకు కసరత్తులు సిద్ధం అయ్యాయి. బుధవారం అమెరికాతో భారత్ ఆడిన మ్యాచే ఆ వేదికలో చివరిది. ఇవాళ్టి నుంచి ఈ పాక్షిక స్టేడియాన్ని క్రమంగా తొలగించనున్నారు. కేవలం వంద రోజుల వ్యవధిలోనే నసావు స్టేడియాన్ని నిర్మించారు. అయితే ఈ పిచ్‌పై ఆడిన అన్ని జట్లు తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. అనూహ్యమైన బౌన్స్ ఉన్న ఈ స్టేడియంలో బౌలర్లే పైచేయి సాధించారు. బ్యాటర్లకు పరుగులు తీయడం కష్టం అయ్యింది. మైదానంలో ఉన్న పచ్చికను అడిలైడ్‌ను తీసుకువచ్చి ఇక్కడ పరిచారు. లాంగ్ ఐలాండ్‌లో ఉన్న ఈసన్‌ఓవర్ పార్కులో ఈ స్టేడియాన్ని నిర్మించిన విషయం తెలిసిందే.

పది రకాల డ్రాప్ ఇన్ పిచ్‌లతో ఇక్కడ మైదానాన్ని నింపేశారు. దీంట్లో నాలుగు గ్రౌండ్లు ప్రధానమైనవి కాగా, ఆరు శిక్షణ కోసం వాడారు. బుధవారం మ్యాచ్ తర్వాత క్రమ పద్ధతిలో నసావు స్టేడియాన్ని తొలగించనున్నారు. మైదానం నుంచి తీసిన పచ్చిక లాస్ వెగాస్‌కు తరలించనున్నారు. ఆరు వారాల వ్యవధిలో నసావు స్టేడియాన్ని పూర్తిగా నిర్మూలిస్తారు. ఈ స్టేడియం సామర్థ్యం 34 వేలు. జూన్ 9వ తేదీన భారత్, పాక్ మధ్య జరిగిన మ్యాచ్‌కు ఈ స్టేడియం పూర్తిగా నిండిపోయింది. చిత్రవిచిత్రంగా ప్రవర్తిస్తున్న ఈ వేదికగా ఇండియా నాలుగు మ్యాచ్‌లు ఆడింది. బంగ్లాదేశ్‌తో ఇదే మైదానంలోఓ వార్మప్ మ్యాచ్ కూడా ఇండియా ఆడిన విషయం తెలిసిందే. డ్రాప్ ఇన్ పిచ్‌లపై ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు జరిగాయి. దీంట్లో అన్నీ లో స్కోరింగ్ మ్యాచ్‌లే ఉన్నాయి. తొలి రెండు మ్యాచుల్లో ఏ జట్టు కూడా వంద రన్స్ దాటలేదు. పిచ్ వ్యవహరిస్తున్న తీరుపై అంతర్జాతీయ క్రికెట్ మండలి కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. నసావులో హయ్యెస్ట్ ఛేజ్ ఇండియానే చేసింది. అమెరికాపై భారత్ ఛేజింగ్‌లో 111 రన్స్ స్కోర్ చేసింది. ప్లేయింగ్ ఫీల్డ్ కోసం ఫ్లోరిడాలో పెంచిన ప్రత్యేక గడ్డిని వాడారు. ఇక గ్రాండ్ స్టాండ్స్ కోసం వాడిన సామన్లు అన్నీ ఇటీవల లాస్ వెగాస్‌లో ఫార్ములా వన్ రేస్, గోల్ఫ్ ఈవెంట్లలో వాడినవే ఉన్నాయి. నసావు స్టేడియాన్ని తొలగించేందుకు అక్కడకు భారీ సంఖ్యలో బుల్డోజర్లు కూడా చేరుకున్నాయి.

# రికార్డు స్థాయిలో వింబుల్డన్ ప్రైజ్‌మనీ

లండన్: వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌కు చెందిన ప్రైజ్‌మనీని పెంచేశారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో 50 మిలియన్ల పౌండ్ల(రూ.534 కోట్లు) ప్రైజ్‌మనీ ఇవ్వనున్నారు.

సింగిల్స్ ఛాంపియన్‌కు 2.7 మిలియన్ల పౌండ్లు దక్కనున్నాయి. ఈ విషయాన్ని ఆల్ ఇంగ్లండ్ లాన్ టెన్నిస్ క్లబ్ ప్రకటించింది. గత ఏడాది టోర్నీతో పోలిస్తే ఈ ఏడాది ప్రైజ్‌మనీ సుమారు 11.9 శాతం పెంచేశారు. అంటే ఇది సుమారు 5.3 మిలియన్ల పౌండ్లు ఎక్కువ అని అధికారులు పేర్కొన్నారు. టోర్నీ ఫస్ట్ రౌండ్‌లో ఓడిన ఆటగాడికి 60 వేల పౌండ్లు ఇవ్వనున్నారు. వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ జూలై 1 నుంచి 14వ తేదీ వరకు జరగనున్నది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**